వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 30, మార్చి 2025 | 16 పేజీలు

## కేయూ వార్షిక బడ్జెట్ రూ.428కోట్లు




16లో.. బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆచార్య సురేష్‌లాల్



# చేతగాని దద్దమ్మలా రాష్ట్ర ప్రభుత్వం..

- పీడీ యాక్ట్ కేసులు పెట్టడం లో తీవ్ర జాప్యం..
- మంత్రి సీతక్క ఆదేశాలే వాళ్లకు లక్ష్మణ రేఖ..?
- మంత్రి సీతక్క అధికారులపై నియంత పాలన ఆపండి...
- మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసిన ఆదివాసి రైతులకు న్యాయం చేయండి.
- మంత్రి ఇలాఖాలో మక్క రైతుల ఆత్మహత్యలు..
- మృతి చెందిన రైతుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలనీ డిమాండ్...
- జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ... మీ అధికారాలను బాధ్యతాయుతంగా నిర్వర్తించండి...
- భారత రాజ్యాంగం కల్పించిన 1/70 చట్టాన్ని అమలు చేయండి.
- ఏజెన్సీ ప్రాంతాలలో చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికారులు...
- చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో జాతీయ ఎస్టి కమిషన్ అలసత్వం చేయదు...

గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్

2 లో..



ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం), ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని వాజేడు,వెంకటాపురం, కన్నాయిగూడేం మండలాలలో విదేశీ బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి అనారోగ్యం , అప్పుల పాలై ఆర్థిక భారంతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల పరామర్శకు కమల దళం కదిలింది. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలో చిరుతపల్లి గ్రామానికి చెందిన మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించి వారికి బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ కళ్యాణ్ నాయక్ చేత ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఓపెన్ టెక్స్ కార్పొరేట్ సంస్థ రూ.కోటి 25 లక్షల నిధులతో ఐదు గ్రామాల్లో అభివృద్ధి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు.. మంత్రి సీతక్క




2 లో..

## గ్రామాల అభివృద్ధికి మొట్టమొదటి అడుగు

ములుగు జిల్లా, ప్రభాత వార్త : ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో శనివారం నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ కార్పొరేట్ సంస్థ వారి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్లు మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. పట్టణ ప్రాంతాలలోని కార్పొరేట్ సంస్థల యజమానులు తమ సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామమని, ఆయా కంపెనీల అధికారులు మొదటి అడుగు వేశారని సీతక్క అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల అధికారులు మారుమూల గిరిజన గ్రామాలను దత్తత తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, జిల్లాలోని ఏడు గ్రామాలను నాలుగు నెలల క్రితం దత్తత తీసుకొని గ్రామ సభలలో ప్రజలు నిర్ణయించిన పనులను పూర్తి చేయడం చెప్పుకోదగ్గ విషయమై అన్నారు.

## సకల శుభాలకు ఆది.. ఉగాది

### శ్రీవిశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త: వసంత ఋతువు ఆగమనం.. కోయిలమ్మ రాగాలు.. షడ్రుచుల సమ్మేళనం.. చైత్ర శుద్ధ పాడ్యమి రోజు తెలుగువారి లోగిళ్ళ కొత్త సంవత్సరం ప్రారంభమే ఉగాది. ఆరు రుచుల ఉగాది పచ్చడతో పండుగ సంబరాలతో తెలుగు నూతన సంవత్సరం శ్రీవిశ్వావసు నామాకు ఆహ్వానం పలుకుతున్నారు. ఉగాది అంటే ఆరంభమని అర్థం. ఏడాదిలో వచ్చే 12నెలలను ఒక సంవత్సరంగా లెక్కిస్తారు. తెలుగు చైత్రమాసంలో మొదట వచ్చే తిథిని ఉగాదిగా జరుపుకోవడం తెలుగు వారి సాంప్రదాయం. ఈ ఏడాది మార్చి 30 ఆదివారం శ్రీవిశ్వావసునామ సంవత్సరం ప్రారంభమవుతుంది.





16 లో..

# చేతగాని దద్దమ్మలా రాష్ట్ర ప్రభుత్వం..

మొదటిపేజీ తరువాయి

**మంత్రి ఇలాఖాలోనే రైతులకు ఘోర అన్యాయం...**

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ... గత 53 రోజులుగా ఆదివాసి సంఘాల రైతులు మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి , నకిలీ విత్తనాలతో దిగుబడి రాక మోసపోయిన రైతులు ధర్నాలు రాస్తారోకాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చేతగాని దద్దమ్మలాగా చేతులు కట్టుకొని చూస్తుందన్నారు. 400 పైగా రైతులు దాదాపు 2000 వేల ఎకరాలకు పైగా మొక్కజొన్న పంటలు వేసి నకిలీ విత్తనాలను రైతులకు ఇచ్చి మోసం చేసినటువంటి బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి పీడీ యాక్ట్ కూడా పెట్టేవరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.ఆర్గనైజర్ పేరుతో మధ్యవర్తులకు అధిక శాతం వాటాన్ని ముట్టచెబుతూ రైతుల కష్టాలను కాజేస్తున్న ఏ నాయకులను వదిలిపెట్టేదే లేదని అన్నారు.గత ఎనిమిది సంవత్సరాలుగా ములుగు జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న విత్తనాలను సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం కలిగిందని అన్నారు.రైతుల బాధలు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక తమ కష్టానికి తామే కారణం అంటూ నిందలు వేసుకొని ఆ బాధలను దిగమింగారు. స్థానిక మంత్రి సీతక్క సొంత జిల్లాలోనే రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే చూసి చూడని పరిస్థితుల్లో మంత్రి సీతక్క ఉన్నారని అన్నారు. రైతుల చావులు పట్టవా..ఇసుక క్వారీలకు సంబంధించిన విషయాలు మాత్రమే పట్టించు కుంటారా అని అన్నారు.రైతులకు అన్యాయం జరుగుతుంటే మీరెక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కనీసం వెంకటాపురం మండలానికి ఐటీడీఏ చైర్మన్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పీవో నేటి వరకు ఎందుకు రాలేదని మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను వెంటనే నిషేధించాలని అన్నారు. నష్టపోయిన రైతులకు పంట నష్టం కింద పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా మోసం చేసిన కంపెనీలు కూడా రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని అన్నారు . మృతి చెందిన రైతులకు50 లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫున, విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల తరఫున కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరారు.మనీ ల్యాండరింగ్ కేసులు ఏమయ్యాయి అని నిలదీశారు. 1/70 చట్టాలకు విరుద్ధంగా కార్పొరేట్ కంపెనీల సాగు చెల్లదని అన్నారు.. గిరిజన రైతులకు అన్యాయం జరుగుతుంటే ఐటిడిఎ పిఒ ఏం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ , ఐటిడిఏ పిఓ యొక్క అలసత్వం ,బాధ్యత రాహిత్యం వల్లనే మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసిన రైతులు మరణాల వరకు వెళ్లారని అన్నారు. ఐటీడీఏ పీవో ఉన్నది ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉన్నారే తప్ప... రాజకీయా లకు లోబడి మీ యొక్క అధికారాలను బాధ్యత రాహిత్యంగా వదిలేశారన్నారు.ఇటువంటి ఐటిడిఏ పీవోలు ఏజెన్సీ ప్రాంతాలలో విధుల నిర్వహణకు అధికారులు నియమంచకూడదని ఆదివాసి రైతులు అంటున్నారని అన్నారు.స్థానిక మంత్రి ఆదేశం మాత్రమే వాళ్లకు లక్ష్మణ రేఖ అని అన్నారు.జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ ఆ లక్ష్మణ రేఖను దాటి ఏ పని చేయట్లేదన్నారు.ఆమె చెప్పిందే ఆదేశం అన్నారు. స్థానిక మంత్రి నియంత పాలన వదిలి ఆదివాసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, స్టేట్ కౌన్సిల్ నెంబర్ జవహర్లాల్ గారు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గొలకోటి త్రినాధ రావు, స్టేట్ గిరిజన మోర్చా జనరల్ సెక్రెటరీ కొత్త సురేందర్, ఎస్టి మోర్చా అధ్యక్షులు గడిపల్లి.సత్యం,జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల రవీందర్ రెడ్డి ,జినుకుల కృష్ణాకర్ రావు, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు గుగులోతు స్వరూప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య, పాలసీ ఎండ్ రీసెర్చ్ రాష్ట్ర నాయకులు రాజు నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, ములుగు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధికి మొట్టమొదటి అడుగు

జగ్గన్నపేట గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఆట వస్తువులను అందజేశారని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం ఆర్ఓఆర్ ద్వారా మంచినీటిని అందించనున్నారన్నారు.ఇదే తరహాలో ఎల్బీనగర్ గ్రామ ప్రజలు కోరిక మేరకు ఆటో, సైకిళ్లు గేదెలను అందించారని వివరించారు. కార్పొరేట్ సంస్థల యజమానులు గ్రామీణ ప్రాంతాలను మరో మూడు సంవత్సరాలు దత్తత తీసుకున్న పక్షంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలుగా మారిపోయే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

**ఓపెన్ టెక్స్ కార్పొరేట్ సంస్థ కోటి 25 లక్షల నిధులతో ఐదు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు....**

**జగ్గన్నపేట గ్రామం...**

జగ్గన్నపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో6 కొత్త టాయిలెట్ల నిర్మాణం,వంటగది కోసం కొత్త పైకప్పు, ప్రిన్సిపాల్/ అడ్మినిస్ట్రేషన్ రూమ్ ఫ్లోరింగ్,10 మంది మల్లయోధుల కోసం రెజ్లింగ్ పరికరాలు, న్యూట్రిషన్ కిట్‌లు,సౌర కాంతి వ్యవస్థ నిర్మాణానికి ప్రతిపాదనలు,జగన్నపేట గ్రామంలో పైప్‌లైన్‌తో కూడిన బోర్‌వెల్ కి నిధులు సమకూర్చారు.

**పులిగుండం గ్రామం...**

పులిగుండం గ్రామంలో కొత్త ఆర్ఓ యూనిట్ ఇన్‌స్టాలేషన్,పాఠశాల భవనం మరమ్మత్తు,టాయిలెట్ మరమ్మత్తు కి నిధులు సమకూర్చారు.



**చిన్న గుంటూరు పల్లి గ్రామం, ఎల్బీనగర్...**



చిన్నగుంటూరుపల్లి గ్రామంలో ఆర్వో యూనిట్ మరమ్మత్తు,ఎల్ బి నగర్ లో జీవనోపాధి కిట్లు,పాల డబ్బాలతో 10 గేదెలు,2 ఆటోలు,6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 10 సైకిళ్లు,80 మంది మహిళలకు పోషకాహార కిట్లు,

**పైప్‌లైన్‌తో కూడిన బోర్‌వెల్ కి నిధులు సమకూర్చారు...**

**చంద్రు తండా...**

చంద్రు తండాలో అంగన్‌వాడీ భవనం,వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయడానికి షెడ్/గోడౌన్,జీవనోపాధి కిట్లు, పాల డబ్బాలతో గేదెలు,95 మంది మహిళలకు పోషకాహార కిట్లు,కొడిశాలకుంట గ్రామంలో పాఠశాల మరమ్మతు మరియు కాంపౌండ్ గోడ, జుటార్ తుగ్మయా,62 మంది మహిళలకు పోషకాహార కిట్లు అందజేశారు.

**సర్వీస్ నౌ సంస్థ ద్వారా 25 లక్షల 50 వేలు గిరిజన గ్రామ దత్తత అభివృద్ధి...**

ములుగు మండలంలోని ఇంచెంచెరువు పల్లెలో సర్వీస్ నౌ సంస్థ ద్వారా 25 లక్షల 50 వేలతో గిరిజన గ్రామ దత్తత అభివృద్ధిలో భాగంగా బోర్‌వెల్,వాటర్ ట్యాంక్,15 సోలార్ వీధి దీపాలు,9 జీవనోపాధి కిట్లు (గేదెలు),పాల డబ్బాలు,స్ప్రేయింగ్ పంపులు,విత్తనాలు,టార్పాలిన్ షీట్లు,

**అత్యవసర ఛార్జింగ్ లైట్లు,**

తైవాన్ స్ప్రేయర్లు,139 మంది మహిళలకు పోషకాహారం కిట్లు మంత్రి సీతక్క, నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల,సర్వీస్ నౌ సంస్థ ప్రతినిధులు విద్యానంద, స్నేహలత, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి,సంపత్ రావులతో కలసి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓపెన్ టెక్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఇంజనీరింగ్, సైట్ లీడర్, సైట్ సంగీత యనమంద్ర, వ్యవస్థాపకులు !! గ్లోబల్ సీఈవ్,నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు రీడిజైన్‌పై న్యాయవిచారణ జరిపించాలి

**-తెలంగాణ విద్యావంతుల వేధిక రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలడిమాండ్**

**-ఇల్లందు, మానుకోట, డోర్నకల్ నియోజకవర్గాలకు సీతారామ నీళ్ళు ఇవ్వాలి**

**గార్ల, మార్చి29 ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు రీడిజైన్‌లో జరిగిన భారి అవినీతి, అక్రమాలపై సమగ్రంగా న్యాయవిచారణ జరిపించాలని, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరందించాలని వ్యక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యావంతుల వేధజక ఆద్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్‌భవన్‌లో తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వసమాజం వ్యవస్థాపకులు జంపాల విశ్వ అద్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలుపార్టిల నేతలు పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోళ్ళపాడులోని సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో మంత్రిగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతు ప్రతిపాదిత ప్రాజెక్టు నమూనాను మార్చి ఇల్లందు, మానుకోట, డోర్నకల్ నియోజకవర్గాలకు తాగు, సాగు నీరందించక తీరని అన్యాయం చేస్తు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు తరలించుకపోవడం అన్యాయమన్నారు. గోదారి జాలాలను సీతారామప్రాజెక్టు ద్వారా తరలిస్తు వర్షాలపై ఆధారపడి ఒక్కపంట పండించుకునే ఇక్కడి ఏజన్సి ప్రాంతాలకు ఒక్కచుక్క నీరందించకుండా పుష్కలంగా పంటలు పండే ప్రాంతాలకు తరలించుక పోవడం తీరని అన్యాయమని, ప్రాజెక్టు పేరుతో జరిగిన అవినీతి అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి ఇల్లందు, మానుకోట, డోర్నకల్ నియోజకవర్గాల ప్రజలకు సాగు, తాగు నీరందించాలని లేనియెడలా అన్ని రాజకీయపార్టిలు, ప్రజాసంఘాలు, కులసంఘాలు, రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఇపై రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అద్యక్షులు, మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, బహుజన సాహిత్య వేధజక జిల్లా అద్యక్షులు వజ్రం నాగేశ్వరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళితారక రామారావు, న్యూడెమక్రసి మండల కార్యదర్శి గుగులోత్ సక్రు, సిపిఎం మండల కార్యదిర్శ అలవాల సత్యవతి, టిడిపి మండల నాయకులు, జిల్లా రైతుసంఘం నాయకులు కత్తిసత్యం, శివాజీ, పద్మశాలిసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి, మండల అద్యక్షులు అలవాల రామకృష్ణ, రాంపురం మాజీ సర్పంచ్ బాదావత్ రవి, ఎమ్మార్పిఎస్ మండల అద్యక్షులు దూడపంగు శ్రీనివాస్, కళాకారులు ఇమ్మడి వెంకన్న, ఎస్.నాగరాజు, ఎమ్మార్పిఎస్ నాయకులుదేశపాక మురళి, తదితరులున్నారు.

## మృతిచెందిన మాజీ జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలుస్తాం

**గార్ల, మార్చి29 ప్రభాతవార్త:**

అనారోగ్యంతో అకాల మరణం పొందిన సీనియర్ మాజీ జర్నలిస్టు యాకూబ్‌మియా కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తామని టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. ఐజెయు జిల్లా బాద్యులు, మండల జర్నలిస్టులతో కలిసి సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా కుటుంబానికి అంతక్రీయల కోసం అత్యవసర సమయంగా సంఘం మండల శాఖ 6వేల రూపాయలను ఆయన చేతుల మీదుగా అందించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి అదైర్యపడోద్దని, దైర్యంగా ఉండాలని మనోదైర్యం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు యాకూబ్‌మియా కుటుంబ పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ పరంగా ఇంధిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం, ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్షులు నేలం శ్రీనివాస్, కార్యదర్శి రూపన్ శంకర్, కోశాధికారి మాదా శ్రీకాంత్, జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, షేక్ బుడాన్, తోడేటి రాము, మండల బాధ్యులు, జర్నలిస్టులు, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు, మాజి సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, నామా సైదులు, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## నేటి కొండలమ్మ జాతరమహోత్సవానికి హాజరుకానున్న ఎమ్మెల్యే

**గార్ల, మార్చి29 ప్రభాతవార్త:**

ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రతియేటా మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామసమీపాన కొలువైన కొండలమ్మ తల్లి జాతరమహోత్సవంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఉదయం 10గంటలకు హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు శనివారం ఒక పత్రికా ప్రకటనలో పెర్కోన్నారు. ఈసందర్బంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని, అందుకుగాను మండల మాజి ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ కాంగ్రెస్‌పార్టి నాయకులు, పార్టి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ.**
**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి.**
**ముస్లింలకు రంజాన్ చాలా గొప్ప పండుగ.**
**ముస్లిమ్ సోదరులకు ముందస్తుగారంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండ సురేఖ.**



**వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 29 ప్రభాతవార్త :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండడమే కాకుండా మైనార్టీ సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుందనిరాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మైనార్టీల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ముస్లింలతో కలిసి మంత్రి కొండ సురేఖ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. మంత్రి కొండ సురేఖ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ.చైర్మన్ ఖోస్రో పాషా ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ ఖాన్, కావేటి కవిత, సునీల్ జోషి, పోశాల పద్మ, మరిపల్ల రవి, చింతాకుల అనిల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ ఆయూబ్ అలీ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం పురుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### డ్రక్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ తనిఖీలు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఆత్మ హత్య ప్రయత్నం చేసుకున్న వ్యక్తిని కాపాడిన మడికొండ పోలీసులు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న తరాలపల్లి గ్రామానికి చెందిన పుల్యాల భూపాల్ రెడ్డి అను వ్యక్తి ఇచ్చిన సమాచారం ప్రకారం అతని తమ్ముడు పుల్యాల సందీప్ రెడ్డి ఇంట్లో ఆర్థిక పరమైన సమస్యల వలన ఆత్మ హత్య చేసుకుంటాను అని ఇంట్లో నుండి వెళ్లిపోవడం తో భూపాల్ రెడ్డి 100డయల్ కు ఫోన్ చేయగా రాజు కాన్స్టేబుల్ వెంటనే స్పందించి విషయాన్ని మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ కి తెలియజేయడంతో ఇన్స్పెక్టర్ వెంటనే స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టీమ్ ఫామ్ చేసి తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కనుగొనడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించగా అతడు జాఫర్ ఘడ్ లో ఉన్న విషయం తెలుసుకుని పోలీస్ సిబ్బందిని అక్కడకు పంపి అతడిని గుర్తించి అతడిని క్షేమంగా అతని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు మరియు ఉన్నతాధికారులు స్థానిక ఇన్స్పెక్టర్ ను మరియు వారి సిబ్బందిని అభినందించారు.

# ఎడ్యుకేషన్ హబ్ గా పరకాల

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల మార్చి 29 (ప్రభాత వార్త)** పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలనుటాస్క్అధికారులతో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు.కళాశాల ప్రాంగణాన్ని సుందరీ కరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు.ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థానిక నిరుద్యోగ యువత ఉపాధిచుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.అలాగే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంకు సుందరీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రం కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా , ప్లేస్మెంట్స్ ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి , రీజినల్ సెంటర్ హెడ్ సవీన్ రెడ్డి , హన్మకొండ ఇండస్ట్రీస్ జీఎం నవీన్, ఆర్డీవో నారాయణ ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సందర్భంగా జేవి స్వామికి ఘన సన్మానం

**మార్చి 29, ప్రభాతవార్త బాలసముద్రం :** టీ జి ఎస్ ఆర్ టి సి వరంగల్ టు డిపోలో గత 35 సంవత్సరాలుగా కండక్టర్ గా మరియు గత సంవత్సరం నుండి టిమ్స్ మిషన్ టెక్నీషియన్ గా పనిచేసిన జంగా వెంకటస్వామి (జె.వి. స్వామి) శనివారం పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ వి. జ్యోత్స్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ జ్యోత్స్న మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఎటువంటి ఆటంకం లేకుండా తన యొక్క వృత్తిని నిర్విరామంగా మంచి ప్రవర్తనతో కొనసాగించి డిపోకు మంచి పేరు తెచ్చారని, జే వి స్వామిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ డిపో అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్మిక సంఘ నాయకులు వి.కే. స్వామి మాట్లాడుతూ కండక్టర్ గా 35 సంవత్సరాలు ఎటువంటి ఆటుపోట్లు లేకుండా 35 సంవత్సరాలు కండక్టర్ గా విధులు నిర్వహించి గత సంవత్సరం నుండి టీమ్స్ మిషన్ టెక్నీషియన్ గా పనిచేస్తూ ప్రతి ఒక్కర్ని తనదైన శైలిలో మాట్లాడుతూ అందరినీ నవ్విస్తూ తన పాటల ద్వారా అందరిని ఆకట్టుకునే జేవి స్వామి నేడు తమ నుండి పదవీ విరమణ పొంది దూరమవు తున్నందుకు బాధగా ఉందని కానీ ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదు కాబట్టి మిగిలిన శేష జీవితాన్ని తను తన కుటుంబం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) జోష్ణ, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) అమల, డిఎం ఆఫీస్ సూపర్నెంట్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ మురళి, ఆఫీస్ సిబ్బంది, డిసి ఎం. నరసయ్య, ఏడీసీలు ఆర్వి గోపాల్, యాకస్వామి, ఎం. రవీందర్, పి. రవీందర్, బి. కే. స్వామి, రాజేందర్, కిషన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎన్.ఎస్. నారాయణ, ఎమ్మెస్ రావు, కాజీపేట రవీందర్, నగేష్, రాజు లతోపాటు కార్మిక సంఘ నాయకులు ఎం శ్రీనివాస్, మరియు సంతోష్, ప్రసాద్, జె.వి స్వామి కుటుంబ సభ్యులు, సెక్యూరిటీ సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# బిటి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 29*



పల్లెలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యంఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారురోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలీ నేడు రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోని, స్థానిక రైతుల ఆకాంక్షల నెరవేరుస్తూ కొండూరు 2బీ హెచ్ కె నుండి మైలరం వరకు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన.. గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రేడ్డి గారు.ఎన్నికల హామీల్లో కొండూరు గ్రామస్తులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ,ఈరోజు బిటి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారికి, మరియు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,అనంతరం ఎంఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రేడ్డి గారు మాట్లాడుతూ.....!! పల్లెలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు.., ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, చారిత్రాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది అని,అన్నారు,నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో నెరవేరుస్తాన్నాని హామీ ఇచ్చారు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని,గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గారు వెంట ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం

*.మహాదేవపూర్, మార్చి 29,*

ప్రభాతవా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మహాదేవపూర్ యొక్క సర్వ సభ్య సమావేశము శనివారం రోజున సంఘ అధ్యక్షులు చల్ల తిరుపతయ్య అధ్యక్షతన సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశములో సంఘం కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు, రైతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు సభ యందు సంఘం గత సంవత్సరం సాధించిన అభివృద్ధి మరియు కొత్తగా చేయబోవు అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. సంఘం కార్య వర్గ సభ్యులు మరియు సభ్యులు సంఘం ద్వారా కొత్తగా..1. ఎల్. పి .జి. డీలర్ షిప్, 2. సూపర్ మార్కెట్, 3. ఇఫ్కో డీలర్ షిప్, 4, ఎఫ్. పి. ఓ, 5. జనరిక్ మెడికల్ షాప్ ఏర్పాటు చేయుటకు సమావేశం నందు చర్చించి తీర్మానించనైనది. ఈ సమావేశమునకు సంఘం అధ్యక్షులు చల్ల తిరుపతయ్య, సంఘం కార్యవర్గ సభ్యులు దాసరి సమ్మయ్య, తోట సుధాకర్, చీర్ల తిరుపతి రెడ్డి, పంతంగి సుమన్, లింగం పెల్లి మాధవ రావు, కలుగురి సమ్మక్క, పీర్ల శ్రీనివాస్, వడ్లకొండ సమ్మయ్య, జిల్లా



సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ సీ హెచ్ సుప్రజ, సంఘం మాజీ అధ్యక్షులు వామన రావు, కోట రాజబాబు, ఆకుతోట సుధాకర్, కటకం అశోక్, అడుప లక్ష్మీ ్మనారాయణ, కోట సమ్మయ్య, కలికోట ధనుంజయ్, గంజి మల్లయ్య, వేముల కిష్టయ్య, జాడి గట్టయ్య, ఆవీరినేని తిరుపతిరావు, పెండ్యాల నరసింహస్వామి, ఆన్ కారి ప్రభాకర్, బుర్రి శివరాజు, సంఘ సెక్రెటరీ కుమ్మరి రాజబాబు, సంఘం సిబ్బంది, సంఘం సభ్యులు మరియు వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు.

# సాంప్రదాయాలకు పుట్టినిల్లు ఉగాది పండగ

## మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్

## జెడ్పిబిహెచ్ఎస్ లో ముందస్తు ఉగాది సంబురాలు

*.మహాదేవపూర్, మార్చి 29, ప్రభాతవా*

మ్తహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ప్రధానోపాధ్యాయులు బి. రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ముందస్తు ఉగాది పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, మహాదేవపూర్ ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ శశాంక్ హాజరై తెలుగు సంస్కృతి గొప్పదనాన్ని సంప్రదాయాల్లో దాగివున్న సైన్స్ ను వివరించారు. వేగంగా పరుగులు పెడుతున్న సాంకేతిక యుగంలో సనాతన సంప్రదాయం అనేది ఏమిటో కూడా తెలుసుకునే సమయం దొరకని పరిస్థితి, దానివల్ల తెలుగు ఏంటి తెలుగు సంస్కృతి ఏంటి పండగలేమిటీ అనేది పూర్తిగా తెలుసుకోలేక పోతున్నాము. మనం ఎవరమో మన పూర్వీకుల సంస్కృతి ఏమిటో తెలియజేయడం కోసం



ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించడం అనేది మంచి ఆలోచన అని మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ నిర్వాహకులను అభినందించారు. ఈ సంబురాలలో విద్యార్థులందరు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి సీతకోక చిలుకల్లా గంతులు వేస్తూ ఆనందంగా పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరూ కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించారు.

# సొసైటీ అభివృద్ధికి సంఘటితంగా పాటుపడాలి

## పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్

*మహముత్తారం, మార్చి 29,*

అభివృద్ధికి సంఘటితంగా పాటుపడాలని మహా ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సోమశాంత కుమార్ తెలిపారు శనివారం మహముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించగా అయినా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మేరకు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో అనేక తీర్మానాలకు ప్రతిపాదించారు పురుగుల మందుల వ్యాపారం కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహణ పెట్రోల్ బంక్ ఎల్పిజి గ్యాస్ బోర్లగుడంలో నూతన పిఎసిఎస్ సొసైటీ ఏర్పాటు వంటి తదితర అంశాలపై తీర్మానం చేసుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్య క్రమం లో సహకార శాఖ



సీనియర్ ఇన్స్పెక్టర్ రిలీఫ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, తూడి భాస్కర్ రెడ్డి, వేల్పుల సమ్మక్క,కంపే రాజయ్య, సోదరి మల్లమ్మ, మాజీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఈఓ మార్క శ్రీధర్, సంఘం సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

## .కాటారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్

*కాటారం, మార్చి 29,*

జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని బిజెపి కాటారం మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కాటారం మండల జర్నలిస్ట్ లకు మద్దతుగా బిజెపి మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు 66 మోసాలు 420 హామీలతో అధికారం లోకి వచ్చిందన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో జర్నలిస్ట్ లకు ఇళ్ల పట్టాలు ఇస్తాను అని మాట ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత జర్నలిస్ట్ లను విస్మరించినారన్నారు. వెంటనే ఎలాంటి వివాదాలు లేని పట్టా భూములను జర్నలిస్ట్ లకు అందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో జర్నలిస్ట్ లకు మద్దతుగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ప్రకటన లో పేర్కొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

*మహాదేవపూర్, మార్చి 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేం ద్రం లోని జామా మసీద్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఐటి,పరిశ్రమలు, శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు వారు ముస్లిం మత



పెద్దలు, ముస్లిం సోదరులతో ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడారు. మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలిచేది ఇఫ్తార్ విందు రంజాన్ మాసం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# నేడు పంచాంగ శ్రవణం

*కాళేశ్వరం మార్చి 29, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం లో ఉగాది పండగ సందర్భంగా నేడు సాయంత్రం 5:30 గంటలకు పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, విలేఖరులు హాజరై పంచాంగ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఈఓ ఎస్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు

# సమాచారంపై నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :*



సమాచార హక్కు చట్టం (2005) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేస్తే నెలలు గడిచిన,కనీసం సమాచారం ఇవ్వని యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. సామాన్యులకు సమాచారం ఇవ్వడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని 2005 ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, సమాచారం కోరిన నెలరోజుల లోపు సమాచారం ఇవ్వాలని చట్టం చెబుతున్నా, అవేమీ పట్టించుకోకుండా ఇచ్చిన దరఖాస్తులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఆర్టిఏ దరఖాస్తుల పట్ల యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణ కరువైందని, సమాచారం కోరిన తర్వాత ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ, ఆర్టిఏ చట్టాన్ని పాటించని అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు. పై అంశం మీద ఆర్టిఐ సంచాలకులు ఆచార్య శ్రీనివాస్ ను వివరణ కోరగా దరఖాస్తు చేసిన సమాచారం కోసం సంబంధిత అధికారికి దరఖాస్తు పంపాను. సంబంధిత అధికారి వివరణ ఇస్తే అదే వివరణ ను దరఖాస్తు చేసుకున్న వారికి అందజేస్తానని తెలిపారు.

# వికాసిస్ భారత్ పోటీల్లో కేయూ విద్యార్థుల ప్రతిభ




*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :*

కేంద్ర యువజన మంత్రిత్వశాఖ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వికాసిన్ భారత ప్రతిభ పాటవ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు కేయూ కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు, కళాశాల ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్. ఇంజనీరింగ్ మూడో ఏడాది ఐటీ విద్యార్థి టి. కార్తీక్, సీఎస్ఈ మూడో ఏడాది స్టూడెంట్ ఎన్ శ్రావ్యలు అత్యుత్తమ ప్రతిభ చూపారు. వీరువురు హైదరాబాద్లోని అనురాగ్ డీమ్డ్ వర్సిటీలో రాష్ట స్థాయి పోటీలకు హాజరయ్యారు. 75ఏళ్ళ భారత రాజ్యాంగం అనే అంశంపై ప్రసంగం చేశారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ దాసరి శైలజ, మామిడాల సౌజన్యలు అభినందనలు తెలిపారు.




# య ఆవిష్కార అభియాన్ ద్వారా విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు

**జిల్లా విద్యాశాఖ అధికారిని డి వాసంతి**

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) మార్చి 29*

హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు అన్ని యాజమాన్యాల రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఎలిమెంటరీ (6 ,7 తరగతులు ) సెకండరీ (8, 9 తరగతులు) విభాగాలలో వేరువేరుగా సైన్స్ మరియు గణితంలో మండల స్థాయి క్విజ్,ఏప్రిల్ 3న, జిల్లా స్థాయి క్విజ్ పోటీలు, ఏప్రిల్ 4 తేదీన నిర్వహించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి తెలిపారు. మండల స్థాయిలో ప్రతి విభాగం నుండి ఇద్దరు చొప్పున విజేతలైన నలుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి హాజరవునట్లు చూడాలని మండల విద్యాధికారులకు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే క్విజ్ పోటీలో పాల్గొనే విద్యార్థులకు ఎలిమెంటరీ మరియు సెకండరీ విభాగాలలో నిర్వహించే ప్రతిభాన్వేషణ పోటీలో మరియు సీనియర్ విభాగంలో నిర్వహించే సైన్స్ సెమినార్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుంది. మండల స్థాయిలో పోటీ నిర్వహించే వేదిక మరియు సమాచారం మండల విద్యాధికారులు మరియు సబ్జెక్టు క్లబ్ ప్రతినిధుల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయిలో పాల్గొనడం కోసం తప్పనిసరిగా ఉదయం గం,, 8.30 నిమిషాలకు హాజరు పరచాల్సి ఉంటుంది. జిల్లాస్థాయిలో ఈ పోటీలు ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ లలో నిర్వహించబడతాయని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయి ఓల్డ్ ఏజ్ హోమ్,ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమాలలో ఉచిత వైద్య శిబిరం “

*ప్రభాతవార్త సుబేదారి:*

సాయి ఓల్డ్ ఏజ్ హోమ్ తిమ్మాపూర్, ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరములను గౌరవ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి యం.సాయికుమార్ ప్రారంభించడం జరిగినది. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ “వృద్ధాశ్రమాలు ఏర్పడడానికి ప్రధానంగా కుటుంబ వ్యవస్థలో మార్పులు రావడమే అని తెలిపారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నుండి చిన్న కుటుంబాలు ఏర్పడడం వలన తల్లిదండ్రుల బాధ్యతలు కొందరు సక్రమంగా నిర్వహించలేని సందర్భముగా ఈ ఓల్డ్ ఏజ్ హోములు వచ్చినవి అని తెలిపినారు. ఈ ఓల్డ్ ఏజ్ హుములలో నివసించే వారికి వివిధ రకములైన మానసిక , ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆశ్రమ నిర్వాహకులు వృద్ధుల అవసరాల నిమిత్తము వైద్య పరీక్షలు చేయిస్తూ, వారిని వైద్యుల ద్వారా మానసికంగా సిద్ధం చేయాలని రోగాలకు తగిన చికిత్సలు అందించాలని, తెలిపినారు. ఎవరైనా తల్లిదండ్రులను




నిర్లక్ష్యం చేసినట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఫిర్యాదు చేసినట్లయితే వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి తగిన న్యాయము చేస్తామని తెలిపినారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సమాజంలోని సమస్యల పరిష్కార మార్గము చూపుతామని తెలిపినారు. ఎక్కువ మంది రక్తహీనత, మానసిక, సాంఘిక, ఆర్థిక సమస్యలతో పాటు వ్యక్తిగతంగా వృద్ధులు ఆరోగ్యమును నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే రక్తహీనత సమస్యలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు మొదలగునవి వ్యాప్తి చెందుతున్నాయి. కావున ప్రతి ఒక్కరూ తన ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, సామాజిక బాధ్యతతో జీవించాలని కోరినారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య ఆరోగ్యశాఖ సేవలను విస్తృతం చేయాలని తెలిపినారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాలలో, మండలాలలో, పట్టణ ప్రాంతంలోని ఆరోగ్య సమస్యాత్మక ప్రాంతాల ప్రజలను గుర్తించి, వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపినారు. నేడు ఈ ఆరోగ్య శిబిరంలో 44 మంది పురుషులు, 42 మంది స్త్రీలు, 44 ల్యాబ్ పరీక్షలు మొత్తము 86 మందికి ఉచితంగా రక్త , కంటి , ఈసీజీ పరీక్షలు చేసి, వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు మరియు కంటి అద్దాలు అందించడం జరిగినది . ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ గారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ గారు, వరంగల్ డిప్యూటీ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ సాయి ప్రియ, మెడికవర్ డాక్టర్ పూర్ణచందర్ రెడ్డి, వృద్ధాశ్రమ నిర్వాహకులు లావణ్య, లక్ష్మీనారాయణ సీఐ రమేష్, ఎస్సైలు టి శ్రీకాంత్ ,ఎన్ కృష్ణవేణి , డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సాయి ఓల్డ్ ఏజ్ హోమ్, ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమ సంస్థల సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు .కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*



జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షి ంచారు.

# వరంగల్ టు డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ

*మార్చి 29, ప్రభాతవార్త బాలసముద్రం :*



బాలసముద్రం :శనివారం మధ్యాహ్నం ఆర్టీసీ వరంగల్ టు డిపోలోఉత్తమ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించడం జరిగినది. ఇట్టి అభినందన సభకు డిపో మేనేజర్ వెల్దండి జోత్స్న అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలను సాధించినటువంటి కండక్టర్లు స్వాతి, రాములు, సునీత, సరిత, బీసీ రావు లనుమరియు డ్రైవర్ లను గ్యారేజ్ సిబ్బంది ని శాలువా తో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) జోష్ణ, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) అమల, ఆఫీస్ సూపర్డెంట్ సురేష్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నివీరుకు ఎంపికైన కుక్కల కుమార్. అభినందించిన గ్రామ పెద్దలు.

*శాయంపేట, మార్చి 29,(ప్రభాతవార్త)*



శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన యువకుడు గురువారం విడుదలైన ఫలితాలలో అగ్ని వీరుకు ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కుక్కల సతీష్ కుమారుడు కుక్కల కుమార్ ఐతు అంజి ఆర్మీ జనరల్ డ్యూటీ లో ఎంపిక కాగ మాందారిపేట గ్రామం మాజీ సర్పంచ్ రేణికుంట్ల సదయ్య, తెలంగాణ పద్మశాలి సంఘం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బడుగు అశోక్, మాజీ సర్పంచ్ జిన్న రాజేందర్, కొమ్ముల విజయ్ కుమార్ (నాని )గ్రామంలోని యువకులు,ప్రజలు శనివారం “ కుమార్ “ ను అభినందించారు.

# నిరుద్యోగ యువతకు జాబ్ మేళ.

*శాయంపేట, మార్చి 29, (ప్రభాతవార్త)*



నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 4న పరకాల లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించ బడునని వెల్లడించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత వారి అర్హత సర్టిఫికెట్ల తో జాబ్ మేళా లో పాల్గొని మీకున్నటువంటి స్కిల్స్, (టెక్నికల్ నాన్ టెక్నికల్) ద్వారా ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు. కావున యువత పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమాచారం ఇవ్వడంలో నిరక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలిడి

వైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి మార్చి 29, ప్రభాతవార్త బాలసముద్రం :సమాచార హక్కు చట్టం (2005) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేస్తే నెలలు గడిచిన,కనీసం సమాచారం ఇవ్వని యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. సామాన్యులకు సమాచారం ఇవ్వడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని 2005 ఎందుకు నిరక్ష్యం చేస్తున్నారని, సమాచారం కోరిన నెలరోజుల లోపు సమాచారం ఇవ్వాలని చట్టం చెబుతున్న, అవేమీ పట్టించుకోకుండా ఇచ్చిన దరఖాస్తులు నిరక్ష్యం చేస్తున్నారని, ఆర్టిఏ దరఖాస్తుల పట్ల యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణ కరువైందని, సమాచారం కోరిన తర్వాత ఇవ్వకుండా నిరక్ష్యం వహిస్తూ, ఆర్టిఏ చట్టాన్ని పాటించని అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.

# నేరేడుపల్లిలో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ట భారత్

*శాయంపేట, మార్చి 29,( ప్రభాతవార్త)*



శాయంపేట మండలం నేరేడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాన్ని హిందీ ఉపాధ్యాయుడు భూక్య రవికాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.చిన్నేశ్వర్ రావు అధ్యక్షతన ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు హర్యణ భాష ,సంస్కృతి సంప్రదాయాలను వారి వేషధరణను ప్రదర్శించారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, సుధాకర్,కవిత,తరంగిణి, రేఖదేవి పాల్గొన్నారు.

# కఠిన ఉపవాసం జీవన విధాన మార్పునకు దోహదపడుతుంది

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**మార్చి 29, ప్రభాతవార్త బాలసముద్రం** :శనివారం సాయంత్రం బాలసముద్రం లోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అనుసరించే కఠోర ఉపవాసం వారి జీవన విధానంలో గొప్ప మార్పులకు దోహదపడుతుంది అని మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం భాస్కర్ అన్నారు. దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, జీవిత పర మార్థాన్ని ఎరుకపరిచి, క్రమశిక్షణను పెంపొందిస్తాయి. గంగా, జమునా, తెహజీబ్‌కు తెలంగాణ జన జీవనం దర్పణంగా నిలుస్తుంది అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరులో ముస్లీం సోదరులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉద్యమాన్ని గమ్యానికి చేరడంలో తోడ్పడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పలు కార్యక్రమాల ద్వారా, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణకు మనం దేశ విధానం అన్నారు. కానీకాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది అన్నారు. కార్యక్రమంలో నాయకులు నయీమొద్దీన్, ఖుద్దూస్, ఖలీల్, ఖదీర్, సోనీ, గౌస్ ఖాన్, ఇస్మాయిల్, ముర్తజా, మహమూద్, ఫారుక్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు రంజిత్ రావు, సోదా కిరణ్, పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంది బిజెపి ప్రభుత్వం

భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి మానుకోవాలి
అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిది
గ్రామగ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించాలి
రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు
దనసరి అనసూయ సీతక్క

**ములుగు, మార్చి 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన జరిగిమగ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఇంఛార్జి కైలేష్ నేత ఈ సందర్భంగా సీతక్క గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క ఇంఛార్జి కైలేశ్ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,బ్లాక్,మండల అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధి లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విజన్ స్కూల్ ఉగాది సెలెబ్రేషన్స్

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:

2025లో జరిగిన నవోదయ ఎక్సమ్ లో సీట్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన బహుమతులు ప్రదానం చేసిన వెంకటాపురం మండల లీఠీవీ లక్ష్మీ రాజశ్యనివారం నాడు రాబోయే నూతన సంవత్సరం శ్రీ విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని విజన్ స్కూల్ ఉగాది పండుగ వేడుకలు నిర్వహించడం జరిగిందివిద్యార్థులందరూ సాంప్రదాయ బద్ధమైన వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరై, స్కూల్ డెకొరేషన్ చేసుకొని కనులవిందుగా ఉగాది చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు అధ్యాపకా బృందం పిల్లలకు ఉగాది గొప్పతనం మరియు ఉగాది పచ్చడి తయారీ విధానం సాంప్రదాయ బద్ధంగా చేసించుపినారుఈ కార్యక్రమం కి ముఖ్య



బృందం సుమ మరియు అడ్వకేట్ పూర్ణచంద్రరావు ఘనంగా సన్మానించారు

అతిథిగా వెంకటాపురం మండల లీఠీవీ గారు వొచ్చి పిల్లలకు స్ఫూర్తిదయాకమైన ఉపన్యాసం ఇచ్చి పిల్లలను ఉత్సాహ పరిచిన్నారు. నవోదయ 2025 పరీక్షలో ఆరవ తరగతి లోకి సీట్ సాధించన విద్యార్థిని కందుకూరి జాహ్నవి మరియు వేముల సాహుల్ సాయి లను అభినందించి వారికి బహుమతి ప్రదానం చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్వో లక్ష్మీ రాజయ్య గారిని విజన్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకట రామారావు అధ్యాపక

# ముస్లిం పేదలకు రంజాన్ ఈద్ కిట్స్ పంపిణీ

ప్రభాత వార్త, ఖిలా వరంగల్ .

రంజాన్ పండుగ పురస్కరించుకుని ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ఈద్గా లో, తవ్వకల్ వెల్ఫేర్ ట్రస్ట్, వరంగల్ వారి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ లో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు రంజాన్ ఈద్ కిట్స్, ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ , మరియు ట్రస్ట్ చైర్మన్, ఎండి అబ్దుల్ జబ్బర్ మరియు ఉర్సు దర్గా పీఠాధిపతి, సయ్యద్ ఉభేదా బాబా, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఏసిపి మందిరం నాయక్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ముస్లిం సోదరులకు అందరికీ అడ్వాన్స్ గ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పవిత్రమైన రంజాన్ మాసంలో పేదలకు రంజాన్ కిట్స్ ని పంపిణీ చేసే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తు న్నానని రాబోయే ఉగాది మరియు రంజాన్ పండుగ లను ప్రజలు శాంతియుతంగా జరుపు కోవాలని, హిందూ, ముస్లిం భాయి భాయి అనే నానుడికి ప్రతీకగా ఉండాలని కోరారు.రంజాన్,



లేదా రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల,పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ అవతరించినది "రమదాన్" మాసంలోనే ... రంజాన్ పండుగ అని దానికి మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". అని పిలుస్తారని, ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు, ఫిత్రా జకాత్ ,దానధర్మాలు చేస్తుంటారు అని. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు,మన సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉంటాయని. ఖ పండుగ ఖ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుందని. ఖ పండుగ ఖ మానవాళికి హితాన్ని బోధిస్తుందని, ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుందని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ కాజా ఎండి అబ్దుల్ జబ్బర్, మాట్లాడుతూ నెల రోజుల ఉపవాస దీక్షలు దాదాపు ముగింపు దశకు వచ్చాయని. దాంతో, ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈద్ ఉల్ ఫితర్ పండుగకు సిద్ధమవుతున్నారు. "ఉపవాసాన్ని విరమించే పండుగ" అని కూడా ఈ పండుగను పిలుస్తారని ఈద్ ఉల్ఫితర్ పవిత్ర రంజాన్ మాసం ముగింపును సూచిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు అల్లా ఆశీస్సులు ఉంటాయని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మిస్ కాలనీ సీఐ జే వెంకటరత్నం, మరియు 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ . మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి చాంద్ పాషా. కమిటీ సభ్యులు ఎండి మగ్దూం మీర్జా, హసన్ బేగ్, గఫర్, సాదిక్, సలీం, సర్వర్,ఇతర నాయకులతో పాటు అధిక సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె ఉపేందర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మార్చి 29, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

శనివారం ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ వరంగల్ మరియు హనుమకొండ వారి ఆధ్వర్యంలో వరంగలోని కాశిబుగ్గ ప్రాంతంలో ఉన్న మధర్ థేరిస్స చారిటబుల్ హోం నందు మానసిక వికలాంగులకు ఉదయం 11 గంటలకు సుమారు 40 మందికి అన్నదాన కార్యక్రమాన్ని( బి.ఓ.యు.ఐ.) బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డా. కే. ఉపేందర్ జన్మదినం సందర్భంగా నిర్వహించడమైనది. బి.ఓ.యు.ఐ. డైరెక్టర్ శ్రీ జయశాలి నీ.డీ.సుందరావు స్ఫూర్తి తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. మరియు ఈ కార్యక్రమాన్ని సిబిటి వరంగల్, ఏఐ టిసిసి వరంగల్, ఏఐ టీసీ హనుమకొండ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ సదానంద గారు డి ప్రకాశ్ ఎ అనిల్ జి కూమార్ కే ప్రభు పీ జడ్సన్ ఎస్ ప్రేమా ఎం మనోహార్ కే సతీష్ ఎస్ ప్రశాంత్ రాజేంద్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు




## ఎస్సీ బాలికలకు న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

ములుగు, మార్చి 29, ప్రభాతవార్త :




ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహమును సందర్శించి, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని విద్యాహక్కు చట్టం గురించి మాటా డుతూ, ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాల మధ్య వయసుగల ప్రతి పిల్లలకు విద్యను ప్రాథమిక హక్కుగా చేర్చిందని, అన్ని ప్రయివేటు పాఠశాల లలో 25శాతం ఉచిత సిట్లను రిజర్వుడు చేయడం అవ సరమని,అలాగే బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, పోక్సో చట్టం గురించి, మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది.అలాగే విద్యార్థుల భోజనం నాణ్యతను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ ,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇ. ఓదెమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనత పార్టీలో పలువురు చేరిక

కండువా కప్పి ఆహ్వానం పలికి మంత్రి బండి



**ప్రభాత వార్త ఎల్కతుర్తి** ఎల్కతుర్తి మండలంలోని దామెర వివిధ గ్రామలకు చెందిన యువకులు .మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ తో కలిసి కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరినట్లు వారు తెలిపారు వారిని కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందినీ .బిజెపి నాయకులు తెలిపారు ఈ సంధర్బంగా అద్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ముందు ముందు టీ అర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నుండి వలసలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి రాష్ట కౌన్సిల్ సభ్యులు లక్కీ రెడ్డి తిరుమల రెడ్డి .మాజీ మండల అధ్యక్షులు పోలు నరేష్. చదిరం రాకేష్ బొక్కలపాటి కుమారస్వామి. మంతుర్తి తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు

మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తూ
అండగా నిలబడుతుంది..
మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..
మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ఏటూరునాగారం రూరల్,మార్చి 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగరం ఐటీడిఏ కార్యాలయ ఆవరణంలో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు



సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఐటిడిఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్కచే అయ్యప్ప విగ్రహా ప్రతిష్ట మహోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క )ఏప్రిల్ 16వ తేదీ బుధవారం రోజున ఉదయం 11 గంటల 8 నిమిషములకు ఏటూర్ నాగారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మించినశ్రీ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ వాల్ పోస్టర్ ను శనివారం జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సీతక్కకు అయ్యప్ప గర్భాలయం ముందు మండపం స్లాబ్ నిర్మాణం సుమారు 6లక్షల రూపాయలు పని పెండింగ్ ఉందని కోరగా వెంటనే స్పందించిన మంత్రి సీతక్క మండపం స్లాబ్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టి ప్రతిష్ట కార్యక్రమం వరకు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్స వడ్లవెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్ అల్లి శ్రీనివాస్ గురు స్వామి బోడసత్యం పెండ్యాల ప్రభాకర్ మధు స్వామిఅర్జున్ స్వామి వెలగందుల మాధవ్ ,అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోవిందరావుపేట మండలంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం.

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల కేంద్రంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ, వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మహబూబాబాద్ పార్లమెంటు కమిటీ మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నర్రా శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా , ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి సురవరపు వెంకటరామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జంపాల సత్యం ఆధ్వర్యంలో , నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు, ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వెంకటరామయ్య మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను పెట్టిన పార్టీ,సంస్కరణలో తీసుకోవచ్చు నా పార్టీ తెలుగుదేశం అని పార్టీ 43వ సంవత్సరాల సేవలను గుర్తు చేసు కున్నారు. త్వరలో గ్రామంలో , ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని, తెలిపారు, ఈ కార్యక్రమంలో, దయానందం, కిషోర్, జోగా దేవా, మల్లి కార్జున్ రావు, నాసర్, నర్రా సత్యనారాయణ, పర్వతనేని పూర్ణ, మురళి, మల్లేశ్వరరావు, తుమ్మల సుబ్రహ్మణ్యం, సదానందం, పాల్గొన్నారు

## ఎర్రగడ్డ సమస్యలు పట్టించు కోరా,,,?!!

చేతిపంపు నీళ్లు రావడంలేదు
గల్లీ రోడ్లన్నీ అద్వాన్నంగా మారెను.

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి29)** మండల కేంద్రానికి కూతవేటు లో ఉన్నటువంటి ఎర్రగడ్డ గ్రామంలో సమస్యలు కొట్టుమిట్టాడు తున్నాయి. గల్లీరోడ్లు గుంతలుపడి అద్వాన్నంగా మారాయి. గ్రామస్తులు, వాహనాలు నడవలేని విదంగా ఉన్నాయి. వర్షాకాలం వస్తె వర్షంనీరంతా రోడ్డుపై పడిన గుంతలో నిలిచి బురదమయంగా మారె అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు . ఎర్రగడ్డ సమస్యలు పట్టించుకోవాలని కోరుతున్నారు. అదేవిదంగ గ్రామంలో తాగునీటి కోసం గతంలో వేసినచేతిపంపు



పనిచేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఈచేతిపంపును పట్టించుకున్న నాధుడే లేకుండా పోయాడని గ్రామస్తులు అంటున్నారు. కూతవేటుదూరంలో ఎర్రగడ్డ సమస్యలె పట్టించు కోకపోతె మండల కేంద్రానికి దూరంలో ఉన్నగ్రామాల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో తెలుస్తుందని అంటున్నారు. అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఈగ్రామంలో నెలకొన్న సమస్యలు ఏమాత్రం పట్టించు కోవడం లేదు. రోజురోజుకు గ్రామంలోని జనాభా పెరుగుతుంది. సమస్యలు పట్టించుకోక పోతె ఎలాని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదిండ్లకు ఒకచేతి పంపులేక్కన వేసిన ఈపంపు నీళ్లురావడం లేదు. ఎండల తీవ్రత పెరిగి దాహంతో అలమటిస్తున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పిటికైన మండల అభివృద్ధి అధికారులు పట్టుకుని సమస్యలు పరిస్కరించాలని కోరుతున్నారు. పేదలు నివశిస్తున్న ఎర్రగడ్డ గ్రామంలో ప్రస్తుతం తాగునీటి కోసం చేతిపంపును మరమ్మత్తు చేపిస్తె సమస్యరిస్కారం అవుతుంది.

## ఐటీడీఏ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు చెక్కుల పంపిణీ చేసిన.మంత్రి సీతక్క.

ఏటూరునాగారం రూరల్,మార్చి 29, ప్రభాతవార్త :



శనివారం ఐటీడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరంలో మండల పరిధి లోని 50 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను, ఏటూరు నాగారం లోని చైతన్య మండల సమాఖ్య మహిళ సంఘం సభ్యులకు రూ 86,12, 641.00 విలువ గల చెక్కును, నందిని మహిళ పొదుపు సంఘం సభ్యులకు రూ. లక్ష 50 వేల విలువ గా చెక్కును రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలిసి పంపిణి చేశారు.

## మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణ

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తుంది
ఇఫ్తార్ విందులో మంత్రి సీతక్క



**ప్రభాతవార్తఏటూరు నాగారం :** మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది అని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు మండల కేంద్రంలోని జమా మసీదు నందుశనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడుతూఅన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థన లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మిత్రులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేయటం చాలా ఆనందంగా ఉందని, ఎన్నో ఏళ్లుగా నా గెలుపు లో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారు. జిల్లాలో రంజాన్ ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం మిత్రులందరికీ ముందుగా పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటాయని ఈ సందర్భంగా ఆమె అన్నారుఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూట్ బ్యాగుల తయారీలో ఆదర్శంగా నిలుస్తున్న మహిళ

## -రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన రమ్య

నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త



ఆమె ఒంటరి మహిళ తల్లిదండ్రులతో ఉంటూ స్వయం కృషితో ఎదగాలనే లక్ష్యంతో ముందుకు పోతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. వివరాల్లోకి వెళితే మాదన్నపేట గ్రామానికి చెందిన వివాహిత మాచర్ల రమ్య ఒంటరి మహిళగా ఉంటూ డ్వాక్రాగ్రూపులో చేరి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో తోటి మహిళలతో ముందుకు నడుస్తోంది. ఈ క్రమంలో జూట్ బ్యాగుల తయారిపై మక్కువ పెంచుకుంది. జూట్ బ్యాగులను తయారు చేయడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ క్రమంలో ఈ నెల 25 నుంచి 27 వరకు వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎఫ్‌పివో మేళ సందర్భంగా రమ్య జూట్ బ్యాగులను ప్రదర్శించింది. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో పాటు స్వయం ఉపాధితో తయారైన వస్తు ప్రదర్శనను ఇందులో పెట్టారు. కాగా రమ్య జూట్ బ్యాగుల స్టాండ్‌లను ఏర్పాటు చేసి తయారి విధానం మార్కెటింగ్, జూట్ బ్యాగుల తయారి ద్వారా వచ్చే ఆదాయ వ్యయాల గురించి అధికారులకు విపులీకరించింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలువగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఇందుకు గాను రమ్యను జిల్లా కలెక్టర్ సత్యశారదతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, నర్సంపేట డివిజన్ వ్యవసాయ అధికారి రాంరెడ్డిల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ ప్రదర్శనలో 45 స్వయం సహాయక సంఘాలు పాల్గొనగా రమ్య మొదటి స్థానంలో నిలువడం ఎంతో అభినందనీయమని అధికారులు అభినందించారు.

# వేడుకకు సిద్ధమైన శివకేశవ ఆలయాలు

నల్లబెల్లి, మార్చి 29, ప్రభాతవార్త





తెలుగు సంవత్సరాది ఉగాధి విశ్వావసు సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శివకేశవ ఆలయాలు ఉగాధి వేడుకల కోసం సిద్ధమయ్యాయి. మండలంలోని పలు గ్రామాలలో ఆంజనేయస్వామి దేవాలయాలతో ఆయా గ్రామాల్లో శివకేశవ ఆలయాలు పంచాంగ శ్రవణం, ఆదాయ వ్యయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా వాటి కోసం దేవాలయ నిర్వాహకులు, పంచాయతీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయంతో పాటు శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభయాంజనేయస్వామి దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు నేడు నిర్వహించబడుతాయని దేవాలయ శాశ్వత రాజపోషకులు, దేవాలయ పూజారులు కొండ కృష్ణస్వామి, పెందోట మురళిమోహనచార్యులు దేవాలయ కమిటి నిర్వాహకులు తదితరులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తెలుగు సంవత్సరాది ఉగాధి పండుగ కోసం ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు బందుమిత్ర సమేతంగా సిద్ధమయ్యారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్‌విందు

ఖానాపురం, మార్చి 29, ప్రభాతవార్త



ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక అని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన హజర్ ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయగా విందులో పాల్గొన్న ప్రకాష్‌రావు మాట్లాడుతూ హిందుముస్లిం బాయి బాయి అని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఎంతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టారని, మండలంలోని ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు బోడ పూలు భారతి, కవిత రామస్వామి, సొసైటి మాజీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్, బొప్పిడి పూర్ణ, నాగార్జున రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ ఘనవిజయం

## -బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి ఎన్నిక

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :





యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ, బీఎంఎస్ కూటమి ఘన విజయం సాధించింది. సీఐటీయూపై 30 ఓట్ల మెజారిటీతో విజయం బాహుటా ఎగురవేసింది. బీఆర్ఎస్ కేవీకు మొత్తం ఎన్నికల్లో 390 ఓట్లకు గాను 209 ఓట్లు రాగా సీఐటీయూకు 179, హెచ్ఎంఎస్ 01,బీఎంఎస్: 01 ఓట్లు రావడంతో సీఐటీయూపై 30 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. దీంతో బీఆర్ఎస్‌కేవీ కార్మికులు విజయోత్సవ వేడుకలు మిన్నంటాయి. అధ్యక్షుడిగా పోటీ చేసిన మహేందర్‌రెడ్డి గెలుపొందడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

## జాతీయ నంది పురస్కారం అందుకున్న జానపద కళాకారుడు

తరిగొప్పుల, మార్చి 29 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు, సాంస్కృతిక సారధి గాయకుడు బావండ్లపల్లి చిరంజీవి జాతీయస్థాయి నంది అవార్డు హైద్రాబాద్ బియం బిర్లా మ్యూజియంలో శనివారం అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న సామాజిక సాంస్కృతిక కళారంగాల ప్రతిభను గుర్తించి మేగా హెల్పింగ్ పౌండేషన్ సంస్థ వారు ప్రతిసంవత్సరం పురస్కార గ్రహీతలను ఎంపిక చేయగా ఈ నంది అవార్డు నాకు దక్కడం ఎంతో సంతోషమని అన్నారు. ఈ అవార్డు రావడంపట్ల పలువురు చిరంజీవిని అభినందించారు.

## ఆర్ ఆర్ దాబాలో కుళ్ళిన కోడిమాంసం విక్రయం..!



రఘునాథపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలోని హనుమకొండ-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన గల ఆర్ఆర్ దాబాకు ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ఓ కస్టమర్ శనివారం మధ్యాహ్నం దాబాకు వెళ్లి చికెన్ ఆర్డర్ ఇవ్వగా హోటల్ నిర్వాహకులు తెచ్చిన కుళ్లిన కోడి మాంసాన్ని చూసి ఆ కస్టమర్ కంగుతిన్నాడు. అసలే ఓ వైపు చికెన్ తింటే లేనిపోని వైరస్లు వస్తున్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్న క్రమంలో హోటల్ నిర్వాహకులు ఇలా కుళ్ళిన మాంసాన్ని వడ్డిస్తున్న తీరుపై పలువురు విస్మయం వ్యక్తంచేశారు. మండలకేంద్రంలోని హోటళ్లపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టకపోవడం వల్లే హోటల్ యజమానులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని మండల ప్రజలు మండి పడుతున్నారు. వెంటనే దీనిపై సంబంధిత అధికారులు హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోని మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగుల సేవలను గుర్తించాలి

### -సి.ఎచ్ మురళీ కృష్ణ డిపో మేనేజర్



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ఆర్టీసీ లో సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగులను గౌరవించుకోవడం మన భాద్యత అని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి.ఎచ్. మురళీ కృష్ణ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట డిపో లో రిటైర్మెంట్ అవుతున్న డ్రైవర్లు టి. మల్లయ్య, ఎస్ బాల్ రెడ్డి, కండక్టర్లు డి రామస్వామి, ఎం. ముత్యాలు దంపతులను శాలువా , మెమెంటో లతో డిపో మేనేజర్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రత్యేక ప్రజావాణిలో కలెక్టర్ సత్య శారద.

**వరంగల్ కలెక్టరేట్ మార్చి 29 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దివ్యాంగులు, వయోవృద్ధుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో దివ్యాంగులకు వయోవృద్ధులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగుల సమస్యలపై వచ్చిన దరఖాస్తులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల నుంచి వచ్చిన దరఖాస్తుల పై ప్రత్యేక చొరవ తీసుకొని వెంటన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ కి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ ఠి. కౌసల్య దేవి డి డబ్ల్యు ఓ బి. రాజమణి గార్లు పాల్గొని దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు (09) రాగా అవి డిఆర్డిఓ 04, డి డబ్ల్యు ఓ 02, జడ్పీ సీఈవో 03 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ కి దివ్యాంగులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యల తో వచ్చి దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తును



సంబంధిత శాఖలకి ఎండార్స్ చేస్తూ వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ గ్రీవెన్స్ లో డిఆర్డిఏ ఏవో పరమాత్మ, దివ్యాంగులకు సంబంధించిన సంబంధించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వన్ టైం సెటిల్మెంట్ స్కిం సద్వినియోగం చేసుకోండి

### వరంగల్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే

**నేడు, రేపు (మార్చి 30, 31)!!సెలవు!! రోజుల్లో కూడా సిటిజన్ సర్వీసు సెంటర్,!!మీ!!సేవా!!కేంద్రాలు!!పని చేస్తాయి.**

**బంపర్ ఆఫర్ స్కీమ్కు గడువు నేడు, రేపు!! మాత్రమే**

**......వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త** !!వన్ టైం సెటిల్మెంట్ గడువు ఈ నెల 31 తో ముగిస్తున్నందున నగరవాసులుసద్వినియోగం చేసుకోవాలని జిడబ్ల్యూఎసి కమిషనర్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే నేడొక ప్రకటనలో కోరారు. ఓ టి ఎస్!! గడువు మార్చి 31 సోమవారం తో ముగుస్తున్నందు!!నేడు, రేపు (మార్చి 30, 31 తేదీలు)!!రెండు రోజులుసెలవు!! దినాలు ఉన్నప్పటికి సిటిజన్ సర్వీసు సెంటర్,!!మీ!!సేవా!!కేంద్రాలు!!పని



చేస్తాయని, వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. ముఖ్యంగా అధిక మొత్తం!! బకాయిదారులు!! ఈ సదావకాశాన్ని వినియోగించుకొని 202425వరకు గల పాత బకాయిలు, బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించి 90 శాతం వడ్డీ మినహాయింపు పొందాలని అన్నారు.నగర ప్రజలు!!ఈ బంపర్ ఆఫర్ను సద్వినియోగం చేసుకోని వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు గాని లేదా సిటిజన్ సర్వీసు సెంటర్, కార్యాలయ ఆన్లైన్ కౌంటర్ల ద్వారా, ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా గాని లేదా మీసేవ కేంద్రాల ద్వారా, మై జిడబ్ల్యూఎంసి మొబైల్ యాప్ ద్వారా లేదా https://gwmc.gov.in/cdmataxenquiry.aspx ద్వారా పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

## పోస్టల్ ప్రమాద బీమా ను సద్వినియోగం చేసుకోండి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ పరిధిలోని న్యూ శాయంపేటలో రెండు రోజులుగా శ్రీ రాజరాజేశ్వరి సేవా సంఘం ఆటో యూనియన్ న్యూ శాయంపేట సభ్యులకు పోస్టల్ ప్రమాద భీమను అని ఇవ్వడం జరుగుతున్నది 195 మంది ఉత్న సంఘ సభ్యులకు కేవలం 755/ రూ.లకే 15లక్షల ప్రమాద భీమను అందిఇవ్వడం జరుగుతున్నదని దీనివల్ల ఈ బీమా పొందిన వ్యక్తికి ఏమైనా ప్రమాదం జరిగి అకాల మరణం సంభవిస్తే 15 లక్షల రూ.లు కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది,లేదా ఏదైనా ప్రమాదం జరిగి శాశ్వత వైకల్యం వచ్చినాగాని మొత్తం 15 లక్షల కూడా ఇవ్వడం జరుగుతుందనీ ఇంకా ప్రమాదం జరిగి హాస్పిటల్ లో పడితే లక్ష రూపాయల వరకు ట్రీట్మెంట్ ఖర్చులు కూడా పోస్ట్ ఆఫీస్ బీమా నుండి అందిస్తుందని అంతేకాక ఇంకా ప్రమాదం లో చనిపోయిన వారి పిల్లలకి చదువు లేదా వివాహానికి లక్ష



రూపాయలు కూడా అందిస్తామని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజరు దనుగూరి ప్రమోద్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మొత్తము ఆన్లైన్ లోనే వారుండె ప్రాంతానికి వచ్చి ఇన్సూరెన్స్ ను ఆన్లైన్ విధానంలో చేసి వెంటనే బాండ్ ను అందిస్తామని ఎగ్జిక్యూటివ్ లింగమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సంఘం అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, వైస్ ప్రెసిడెంట్ సునీల్ ,కోశాధికారి రాసమల్ల సురేష్ , గౌరవాధ్యక్షులు గుండు సత్యం , చాడబోయిన జనార్ధన్ ,వేల్పుల పున్న చందర్ , ఆవునూరు లక్ష్మణులు హాజరయ్యారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిరా.

పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు

**వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 29 ప్రభాతవార్త:** పుట్టిన ప్రతి మనిషికి మరణం ఉద్యోగికి పదవి విరమణ తప్పదని కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిరా, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం చిల్డ్రన్ పార్కు లో యోగా సాధకుల బృందం ములుగు జిల్లా, ఏటురునాగారం ప్రభుత్వ గిరిజన ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ పనిచేసి పదవి విరమణ పొందిన వల్లాల సదానందం సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని శాలువాతో సత్కరించి, పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిరా హాజరై మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ప్రతి ఉద్యోగి విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగులు జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిరా అన్నారు. గిరిజన శాఖలో సదానందం క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెలిగి అందరి మన్ననలను పొందారని, ఉద్యోగంలో పదవి విరమణ అనేది సహజమని, ఉద్యోగరీత్యా ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని అన్నారు. అదే విధంగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యక్తి తన దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా చేయాలని, అదే విధంగా సదానందం దంపతులు చిల్డ్రన్ పార్కులోని గత రెండు, మూడు సంవత్సరాలుగా ప్రతి రోజూ యోగా శిక్షణ తరగతులకు రావడం సంతోషకరమని అన్నారు. యోగా చేయడం వలన జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు మానసిక నరాల సమస్యలు రాకుండా నివారిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తన ఇంజనీరింగ్ విభాగంలో నమ్ముకున్న వృత్తి పట్ల అంకితభావంతో పనిచేశారని, ఉద్యోగం జీవితంలో వారు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆనందంగా, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ప్రతిరోజు ఉదయం యోగా చేయడం వలన ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ బత్తుల రాజేందర్, వెంకటేశ్వర్లు , లకావత్ చిరంజీవి, శాంతి , రాజేశ్వరి, మంజుల, కళావతి, కళా, నయన, సురేష్, శివ శంకర్, వెంకట్ చారీ, రవీందర్, గణేష్, సాయిలు తదితరులు యోగా సాధకులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## రామప్పను సందర్శించిన బాలాజీ విద్యార్థులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం ములుగు బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ముందస్తు ఉగాది సంబరాల్లో భాగంగా బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ములుగు ప్రధానోపాధ్యాయులు కొలగాని రజనీకాంత్ మాట్లాడుతూ.. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, ఆరు రుచుల కలయికతో ఏర్పడే ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను వివరించారు. రాబోయే తెలుగు విశ్వావసు సంవత్సరం లో మన పాఠశాల చక్కని విద్యా ప్రణాళికలతో ముందుకు సాగు తుందని వివరించారు. ఈ సందర్భంగానే రామప్పను సందర్శించడం జరిగిందని అన్నారు. అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం విద్యార్థులకు టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ద్వారా కాకతీయులు నిర్మించిన శిల్ప సౌందర్యం, రామప్ప దేవాలయ ఆవశ్యకత గురించి అడిగి తెలుసుకున్నారు. గణపతి దేవుని సేనాలోని రేచర్ల రుద్రుడు ఈ ఆలయాన్ని కట్టాడని, ఈ ఆలయంలోని శిల్పాలకు ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుందని విద్యార్థులకు గైడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, పూర్ణేందర్, జగదీష్, రాకేష్ శర్మ, రంజిత్ రెడ్డి, రాజేష్, అనూష, సునీత, రమ్య, సింధుజ, వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచికలపేట గ్రామంలో పత్తి రైతులకు అవగాహన కార్యక్రమం

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలములోని పెంచికల్ పెట్ గ్రామములో శనివారం రోజున వ్యవసాయ రైతులు కూలీలకు పత్తి చేనులో ఉండే మేలుకవలతో పాటు కంపనీ యాజమాన్యండబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం ఆధ్వర్యంలో ఫీల్డ్ ఆఫీసర్ (ఆర్గ నైజర్ ) రావుల లత మాస్టర్ ఫీల్డ్ ఫీసిలిటేటర్ వంగ రఘు ఉపాధి హామీ కూలీల దగ్గర కు వెళ్లి వారితో ప్రత్యేకంగా మాట్లాడుతూ రైతులు చెరువు మట్టి వాడం ద్వారా మంచి దిగుబడులు పొందుతారని ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలనీ చూసించారు బీసీఐ ప్రాజెక్ట్ ద్వారా పత్తి రైతులందరికి మట్టి పరీక్షలు ఉచితంగా చేస్తామని, రైతులందరూ వాతావరణం మార్పులను తెలుసుకొని పంటల మార్పు చేసుకోవాలని అన్నారు క్రిమిసహార పెస్టిసైడ్ పెస్టి సీడ్ లాంటి నెలలో వాడడం వలన భూసారం దెబ్బతిని మానవ జాతి పశువు సంపద దెబ్బతినే ప్రమాదం ఉందని వారన్నా రు రైతులు సేంద్రియ పద్ధని ఉపయోగించుకోవాలని ఈసందర్భంగా కంపనీ యాజమాన్యం మీడియాతో వివరించారు అనంతరం రైతు కూలీలకు ఎండను దృష్టిలో ఉంచుకొని మజ్జిగ ప్యాకెట్లు అందించినట్లు వారు తెలిపారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశం



తరిగొప్పుల, మార్చి 29 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షతన హర్యానా కల్చరల్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్యానా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషధారణ, నృత్య ప్రదర్శనలను చేశారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఏక్ భారత్, శ్రేష్ట భారత్ ఇన్చార్జి ఉపాధ్యాయిని నాగవెల్లి అనిత సమక్షంలో ఉపాధ్యాయులు విద్యార్థులచే హర్యానా వంటకాలు, సంప్రదాయ వేశాధారణలతో నాట్య ప్రదర్శన చేయించారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సంస్కృతి, సంప్రదాయాల అవగాహన మార్పిడి వంటి భిన్నత్వంలో ఏకత్వ భావన పెంపొందించే ఏకత భావాన్ని స్వర్గీయ దేశ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం రోజు అక్టోబర్ 31,2015, కావున వారి 140వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంను ప్రారంభించారన్నారు. ఒకటే భారతదేశం, ఉన్నతమైన భారతదేశంగా చూడాలని ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, నేటి బాలబాలికలే రేపటి భావిభారత పౌరులు అని, భవిష్యత్తు భారతాన్ని ఉన్నతంగా ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలని, దేశ ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని, మనల్ని ఐక్యత, సహనం, సృజనాత్మకతతో జీవించటానికి ఇలాంటివి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపయోగపడుతాయని తెఇపారు. కార్యక్రమంలో పాఠవాల ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదెజోసెఫ్‌బేబి, ఎండి.యూసుఫ్‌పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, తేజావత్ శ్రీనివాస్, మారోజు కవిత, పుప్పాల సుమలత, ఎం.రవి, పాకాల కుమారస్వామి, గోపగోని సంధ్య, ఆంగోతు సుజాత, కుర్న మంజుల, సీఆర్పీ మహాలక్ష్మీ, కన్నారపు అనూష పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



పాలకుర్తి, మార్చి 29 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆసుపత్రి ప్రాంగణంలోనే కలియతిరిగారు. ఈసందర్భంగా సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ యంత్రం పనితీరును స్వయంగా గమనించారు. జిల్లా వైద్యాధికారికి నేరుగా ఫోన్‌చేసి విధులకు హాజరుకాని వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి చికిత్స కు వచ్చిన రోగులను ఆప్యాయంగా పలకరించారు. వైద్యసేవలు ఆరా తీసి అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రఘునాథపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :

సమాజమే దేవాలయం,ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించారని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య(చంద్రబాబు)అన్నారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో అయన టిడిపి పార్టీ జెండాను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 29 మార్చి, 1982లో స్థాపించి అతి తక్కువ సమయంలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల మల్లేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహ్మద్ జహంగీర్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి ఉమ్మగొని నరసయ్య, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, సీనియర్ నాయకులు కొమురం జి, తానాజీ, ఈర్య నాయక్, నకీర్త సత్తయ్య, నాకీర్త వెంకటేష్, పోన్నాల శ్రీనివాస్, పొన్నాల బక్కయ్య, పొన్నాల వెంకటరమణ, ఇమ్మడిశెట్టి నాగేష్, కాదునూరి మధు సూదన్, సముద్రాల యాదగిరి, గండికోట యాదగిరి, శ్రీశైలం, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం

చిల్పూర్, మార్చి 29 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలకేద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరాస్వామి దేవస్థానంలో శనివారం పురస్కరించుకొని శ్రీ స్వామివారి వార కల్యాణము ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోచరణలమధ్య వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం తిలకించేందుకుగాను వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధిక భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు తాళ్లపల్లి బిక్షపతి, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి వారకళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ వాస్తవ్యులైన కావేరి ప్రకాష్ విజయలక్ష్మి నిర్వహించారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



జనగామ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం రూ.9లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందచేశారు. నియోజకవర్గం వివిధ గ్రామాలలో నిరుపేదలు పలురకాల వ్యాధులతో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఈ విషయం నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో వెంటనే స్పందించి సీఎంఆర్‌ఎఫ్ నిధులనుండి 9లక్షల విలువైన చెక్కులను మంజూరు చేయించారు. అనంతరం లబ్ధిదారులకు నియోజకవర్గకేంద్రంలో కిరణ్‌కుమార్ అందచేశారు. ఈసందర్భంగా బాధితులు చెక్కులను మంజూరు చేయించిన సీఎం రేవంత్‌రెడి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగపురి కిరణ్‌కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బస్సీలాల్ నాయక్, జనగామబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్‌పేట నర్సింగరావు, చీటకోడూరు కరుణాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చిర్రా సత్యనారాయణరెడ్డి, కొన్నె మహేందర్రెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, దాసరి శేఖర్, వెంకిర్యాల రవి, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, యశ్వంతపూర్ శ్రీనివాస్, సౌరబ్ మధు గుప్తా, బుస్సా అంజయ్య, జనగామ ఓబిసి సెల్ వెంకట్, గోపరాజు పల్లి రాజిరెడ్డి, జనగామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాంపల్లి అశోక్, కోహెడ రాజు, రమేష్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని, శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలు అందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూకూడా కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## సజావుగా పదవ తరగతి పరీక్షలు

జనగామటౌన్, మార్చి 29 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఆరవరోజు శనివారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జిల్లా మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన జీవశాస్త్రం పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6238మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 6234మంది (99.94శాతం) విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్షాకేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు ఎస్.శ్రీనివాసచారి రఘునాథపల్లి, జనగామలో నాలుగు పరీక్షాకేంద్రాలను సందర్శించి తనిఖీలుచేయగా, అలాగే జనగామ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.రవికుమార్ జనగామ జిల్లాకేంద్రంలోగల పరీక్షాకేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. అలాగే ప్రత్యేక తనిఖీ బృందాలు 8 పరీక్షాకేంద్రాలను పరిశీలించినట్లు తెలియచేశారు. కాగా, నేడు జరిగిన పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో రమేష్ తెలిపారు.

## పంటలు ఎండితే ఇక చావే..!

### - లక్షల్లో పెట్టుబడులు పెట్టాం..

- సాగునీరు అందించాలని వెల్దండ రైతుల నిరసన



నర్మెట, మార్చి 29 ప్రభాతవార్త :

ఆరు కాలం శ్రమించి పంటలు సాగు చేశామని, లక్షల్లో పెట్టుబడులు పెట్టాను చెరువుకుంటలో నీరులేదు... బోర్లలో నీరులేదు... ఇక రిజర్వాయర్లలో అంతకన్నా లేదు.... గత నాలుగు రోజుల నుండి మాత్రమే రిజర్వాయర్ లోకి నీళ్ల వస్తున్నాయని, తూములు తీస్తే కేసులు పెడదామంటున్నారు ఇదెక్కడి న్యాయం.. అధికారులు తక్షణం స్పందించి చర్యలు చేపట్టకపోతే కాలువల ద్వారా నీరు అందించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తాం అంటూ వెల్దండ రైతులు శనివారం నిరసనకు దిగారు. జెసిబితో తూములు తెరవాలని రైతులు చేసిన ప్రయత్నానికి అధికారుల నుండి కేసులు పెడతామని ఫోను రావడంతో చేసేదిలేక నిరసనకు దిగారు. రెండు రోజుల్లో కాలువల ద్వారా నీరు చేరని పక్షంలో తాము చర్యలు చేపట్టాల్సి వస్తుందని పలువురు రైతులు తెలిపారు. కార్యక్రమంలో రైతులు కళ్యాణం మల్లేష్, రావుల సోమిరెడ్డి, నాగపురి చంద్రయ్య, కాసర్ల శ్రీరాములు, ఆగమల్ల ప్రేమ్ కుమార్, చిర్ర మల్లారెడ్డి, నాగపురి సత్తయ్య, అంజిరెడ్డి, రామయ్య, కళ్యాణం సత్యనారాయణ, కుమార్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగడివేలం వాయిదా

నర్మెట, మార్చి 29 ప్రభాతవార్త :

నర్మెట లో ప్రతీ బుధవారం నిర్వహింపబడే వారాంతపు సంత అంగడి వేలం కార్యదర్శి కందకట్ల శ్రీధర్ అధ్యక్షతన శనివారం నిర్వహించగా రహదారి వేలం పాటకు ఐదు లక్షల 11వేలు గొల్లపెల్లి మల్లేశం పాట పాడగా సర్కార్ ధర రానందున వాయిదా పడిందని, 1.35లక్షలకు తై బజార్ పులి రాజు దక్కించుకున్నాడు. కాగా, రహదారి వేలం పాట ఏప్రిల్ 2కు డిఎల్పిఓబి వెంకట్ రెడ్డి వాయిదా వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.అరవింద చౌదరి, బిల్ కలెక్టర్ చిర వెంకట్రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

## -జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు నిబ్బదతకు నిదర్శనమైన వ్యక్తి మంత్రి పదవికి అర్హుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ కోరారు. శనివారం నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన త్యాగాన్ని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించి మంత్రి పదవిని కట్టబెట్టాలన్నారు. మొదటి సారిగా నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట మండలం అమీనాబాద్ దగ్రామ సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటి చైర్మన్‌గా వరంగల్ డీసీసీబీ చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పీసీసీ సభ్యులుగా ఏఐసిసి సభ్యులుగా పదవులను చేపట్టి క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖార్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షినటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయి, నర్సంపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూరం సాంబలక్ష్మి, నల్లబెల్లి మండల మహిళా అధ్యక్షురాలు సిల్వూరు జ్యోతి, అధ్యక్షురాలు గట్ల కల్పన తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలు వదులుకొని... పార్టీ అభివృద్ధి కోసమే కట్టుబడ్డారు

## -సీనియర్ నేత ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

## -కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు గోపాల్‌నాయక్



చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త

నాడు ఇతర పార్టీల నుండి వచ్చిన రాజకీయ అవకాశాలను పక్కనపెట్టిన ప్రస్తుత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసమే కట్టుబడి ఉన్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు శనివారం చెన్నారావుపేటలో విలేకరులతో మాట్లాడుతూ 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాడన్నారు. అలాంటి వ్యక్తి పార్టీలో చేరిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నాడన్నారు. గతంలో స్వతంత్ర్య ఎమ్మెల్యేగా గెలిచినప్పటికి పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి తిరిగి కాంగ్రెస్‌లో చేరి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఏనాడు కూడా ప్రలోభాలకు, పదవులకు ఆశపడలేదన్నారు. అలాంటి వ్యక్తి మంత్రి పదవికి వంద శాతం అర్హుడన్నారు. గత ఎన్నికల్లో ఏకంగా నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ వచ్చి ప్రచారంలో సంతోషం వ్యక్తం చేశాడన్నారు. అలాంటి ఎమ్మెల్యే దొంతికి కాంగ్రెస్ అధిష్టానం క్యాబినెట్‌లో అవకాశం కల్పించి సముచిత న్యాయం చేయాలన్నారు. అంతేగాక నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన దాఖలాలు లేవన్నారు. మంత్రి పదవి లభిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌విందు

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, మార్చి 29, ప్రభాతవార్త

రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని ఈ పండుగ సందర్భంగా నిర్వహించుకునే ఇఫ్తార్‌విందు మత సామరస్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాస దీక్షలు క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనెలు పొందాలని కోరారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.3.591 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక సొసైటి చైర్మన్ బొమ్మ రమణారెడ్డి, ముస్లిం కుల పెద్దలు పాల్గొన్నారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి





దుగ్గొండి, మార్చి 29, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజి, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ అన్నారు. గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి కృపతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి రావాలని శనివారం కాంగ్రెస్ యూత్ నాయకులు గుడిమెట్లు మొకోల్ల మీద నడిచి ఎక్కి దేవున్ని దర్శించుకొని ఘనంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సాంస్కృతిక అధ్యక్షులు గుండెకారి సునిల్, నాచినపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు ఇజ్జగిరి నరేష్, మహ్మదాపురం గ్రామ యూత్ అధ్యక్షులు ఆడెపు అనిల్, మండల యూత్ నాయకులు బండారి ప్రకాష్, కూరతోట సురేష్, మునుకుంట్ల నాగరాజు, భూక్య గోపి, దండు రాజేందర్, మేక అశోక్, గంగారపు శ్రీకాంత్, కోమాకుల రఘుపతి, బూర్గుల రాజబాబు, ఇజ్జగిరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

## -డిప్యూటి తహసీల్దార్ పల్లకొండ రవి



నెక్కొండ, మార్చి 29, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలోని గంగదేవితండా ఎస్టీకాలనీలో పౌరహక్కుల దినోత్సవంను పంచాయతీ సెక్రటరి కోట శిరీష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అథిదిగా డిప్యూటి తహసీల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మాణం చేయాలని, అంటరానితనం రూపుమాపి సమానత్వం కొరకు సామజిక చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే అందరు సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, ఆర్థిక, రాజకీయ సామాజిక అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా, ఏఈఓ అరుణ్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, సీసీ యాకాంబ్రం, అంగన్వాడీ టీచర్, ఉమాదేవి, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఈ.వెంకన్న, రాష్ట్ర నాయకులు గడ్డం రమేష్, సీఏ రజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు



చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త

పంట సాగులో సేంద్రీయ ఎరువులను వాడటం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో అనే అంశాలపైన మండలంలోని అమీనాబాద్ పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సుకు మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టు డా.సిహెచ్ సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఈ ఎరువుల తయారి వాడే విధానం పలు అంశాలపైన విద్యార్థులకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడటం వలన పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. జీవకోటి మనుగడకు సేంద్రీయ ఎరువులు వాడటం ఎంతో మంచిదన్నారు. దీనిపై పాఠశాల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థలో ముందస్తు ఉగాది వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 29, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్లో శనివారం ముందస్తుగా ఉగాధి పండుగ వేడుకలు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాధి పచ్చడి తయారు చేసి పంపిణి చేశారు. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉగాధి పండుగ రోజున కొత్త ఆశలలో ముందుకెళ్లాలన్నారు. మన జీవితంలో సు:ఖదు:ఖాలు సహజమన్నారు. ఉగాధి పచ్చడి ఆరు రుచులతో ఉంటుందని పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నూతన ఆశయాలతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, మార్చి 29, ప్రభాతవార్త*



పట్టణంలో శనివారం నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ లో అత్యధిక లోడ్ ఉన్నటువంటి ప్రాంతాలు అయిన అంబేద్కర్ బొమ్మ, రెడ్డి కాలనీ మెయిన్ రోడ్, గాంధీ నగర్, లక్ష్మి ్ర నగర్ ప్రాంతాలలో కొత్తగా నాలుగు 100 కెవిఎ లు తీసేసి 160 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్లు మరియు అయ్యప్ప స్వామి గుడి దగ్గర కొత్తగా 100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చడం జరిగింది. రెడ్డి కాలనీ మెయిన్ రోడ్ పైన కొత్తగా అమర్చిన 160 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టి జి ఎన్ పి డి సి ఎల్ భూపాలపల్లి సూపరింటెండింగ్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ భూపాలపల్లి నియోజకవర్గంలో 1.22 కోట్లతో 52 ట్రాన్స్ఫార్మర్లు పెట్టి ఎండాకాలంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా పనులు చేస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఈ సి. పాపిరెడ్డి, ఏడిఈ డి. నాగరాజు, ఏఈ కె. విశ్వాస్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్
వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## భూపాలపల్లి ఏరియాలో కార్మిక సమస్యలను పరిష్కరించాలి

*మార్చి 29, ప్రభాతవాభూపాలపల్లి*



డివిజన్ పరిధిలో ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయ ూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ డిమాండ్ చేశ ారు. భూపాలపల్లి జిల్లా కేంద్ర ంలోని జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ మీటింగ్లో కార్మిక సమస్యలను భూపాలపల్లి జిఎం రాజేశ్వర్ రెడ్డి తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కే టి కే 5 ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ సివిల్ పరిధిలోకి తేవాలని, అన్ని గనుల్లో కాలం తీరిన కాఫ్ లాంప్ స్థానంలో ఎక్సైడ్ బ్యాటరీ తో కూడిన లాంపులను తేవాలన్నారు. ఆఫీసులో గనుల్లో కార్మికులు ఇచ్చిన రిప్రెజెంటేషన్ పరిష్కారానికి సిటిజన్ చార్ట్ లు ఏర్పాటు చేయాలని జిఎంకు వివరించారు. సింగరేణి కాలనీ, గనులలో కోతుల బెడదను నివారించాలని, కేటగిరి వారిగా ప్యానల్ లిస్టు తయారుచేసి డిస్ప్లే చేసి అమలు చేయాలని కోరారు. కెటికె ఒసి 3 లో డస్ట్ సమస్యను పరిష్కరించాలని, భూపాలపల్లి ఏరియాలో ఎస్సి,ఎస్టీ లకు రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి బీసీలకు తగిన న్యాయం చేయాలని అన్నారు. క్వాలిటీ లేని క్యాంటీన్లను రద్దుచేసి కంపెనీ ద్వారానే నిర్వహించాలని జీఎంకు విన్నవించారు. ఇంకా కార్మిక అనేక సమస్యలపై స్ట్రక్చర్ మీటింగ్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వీటిని పరిష్కరించే దిశగా జిఎం సానుకూలంగా స్పందించారని రమేష్ తెలిపారు. ఈ మీటింగ్లో ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి లు ఆసిఫ్ పాషా, మధుగాని విజేందర్ పాల్గొన్నారు.

## టీకే 5వ గనిలో పాయసం పంపిణీ

*కోల్ బెల్ట్, మార్చి 29, ప్రభాతవార్త*



కేటీకే 5వ గని ఆవరణంలో రంజాన్ పండుగ సందర్భంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నైపద్యంలో కార్మికులకు, సూపర్వైజర్లకు, అధికారులకు టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో పాయసం పంచడం జరిగింది. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ మాట్లాడుతూ ఈ యొక్క ఆనవాయిథీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పుడు భూపాలపల్లి లోని అన్ని గనులలో టెంపుల్ కమిటీ ద్వారా అన్ని కులాల మతాల పండుగలను కార్మికులందరూ కలిసి కులాల మతాల అతీతంగా పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఏర్పాటు చేయడమైనదని కార్మికులకు తెలియజేశారు. అలాగే గని మేనేజర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ కులాలకు అతీతంగా కార్మికులందరూ ఐకమత్యంతో ఉండాలని అందరూ కలిసి ఎనిమిది గంటలు కష్టపడి పనిచేయడం వలన గని నష్టాలలోకి పోకుండా లాభాలలో వస్తుందని అలాగే ఉత్పత్తి ఉత్పాదకత మీద కార్మికుల దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కార్మికులకు తెలియజేశారు. తదుపరి వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ సిఎండి విడుదల చేసిన ఉగాది మరియు రంజాన్ సందర్భంగా పంపించిన కరపత్రాన్ని కార్మికులందరికీ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో , ఎండి ఆసిఫ్ పాషా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, దోర్నాల తిరుపతి ఫిట్ సెక్రెటరీ, నారాయణమూర్తి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, రాజేందర్, బి రాయమల్లు, పి రాజయ్య, కుమారస్వామి, నాగేంద్రబాబు, రాజు, ప్రకాష్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలో సహకార గోదాం నిర్మించాలి

*గణపురం మార్చి 29 ప్రభాతవార్త*

మండలం లోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాల దృష్ట్యా గోదాం నిర్మించాలని శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల వినిధికి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందుకూరి బ్రహ్మాచారి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మావాస్య పర్వదినం సందర్భంగా గ్రామ దేవతలకు పూజలు

*గణపురం మార్చి 29 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

## సిమ్మింగ్ పూల్ ను పరిశీలించిన ఇన్చార్జి జిఎం

*మార్చి 29, ప్రభాతవాభూపాల్ పల్లి*



ఏరియాలోని కృష్ణా కాలనీ సింగరేణి స్విమ్మింగ్ పూల్ ను శనివారం సాయంత్రం ఇన్చార్జి జనరల్ మేనేజర్ వెంకటరామిరెడ్డి సందర్శించడం జరిగిందనీ ఏరియా అధికార ప్రతినిధి కె మారుతి పర్సనల్ మేనేజర్ తెలిపారు. వేసవికాలంలో విద్యార్థిని విద్యార్థులకు ఒక్క పూట స్కూల్స్ ఉన్నందున చాలామంది పిల్లలు సాయంత్రం సిమ్మింగ్ కి రావడం జరుగుతున్నదని వాళ్లు ఎలా నేర్చుకుంటున్నారు, ఎంత మంది వస్తున్నారు, స్విమ్మింగ్ పూల్ లోని సౌకర్యాల గురించి తెలుసుకోవడానికి స్విమ్మింగ్ పూల్ ని సందర్శించడం జరిగిందనీ తెలిపారు. వారి వెంట పర్సనల్ మేనేజర్ కె మారుతి , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి. శ్రావణ్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ , సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, స్విమ్మింగ్ కోచ్ లు తిరుపతి , పాక శ్రీనివాస్ ఉన్నారు.

## ఈద్గా ప్రాంగణాన్ని పరిశీలించిన కమిషనర్..

*భూపాలపల్లి రూరల్, మార్చి 29, ప్రభాతవార్త:*



ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ నమాజ్ కొరకు అవసరమైన మోలిక వసతులు కల్పించడం కోసం భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శనివారం భూపాలపల్లి సి ఆర్ నగర్ లోని ఈద్గా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈద్గా ప్రాంగణాన్ని ట్యాంకర్ ద్వారా శుభ్రం చేయించడం చుట్టుపక్కన పరిసరాలను శుభ్రం చేయడానికి సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారి వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ దేవేందర్, జవాన్లు ప్రశాంత్ రామారావు, జామ మసీదు అబ్బా సియా మసీద్ ఉపాధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సాబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

*డాక్టర్ సాయి సుచరిగణపురం మార్చి 29 ప్రభాతవార్త*

ప్రస్తుత వేసవి సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సాయి సుచరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆశ వర్కర్లు సిబ్బంది కి సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సుచరిత మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతుందని ఎండలో తిరుగడం ఆరోగ్యానికి మంచిది కాదని తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి సిబ్బంది, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

## నూతన పంచాంగం ఆవిష్కరణ

*భూపాలపల్లి రూరల్, మార్చి 29, ప్రభాతవార్త*



:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ శ్రీ విజయ గణపతి సర్వ మంగళ సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో నూతన సంవత్సర పంచాంగమును శనివారం ఆవిష్కరించడం జరిగింది. స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నె సాంబయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పంచాంగమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరసనగండ్ల వెంకట రమణాచార్యులు, గౌరవ అధ్యక్షులు ఆకినపెల్లి వీరన్న, ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల మహాధేవ్ , కోశాధికారి దండె సాంబశివుడు ,జిల్లా ఉపాధ్యక్షులు నంది శివకుమార్ ,హరిరఘుశర్మ, వంగళ సత్యనారాయణ, కలకుంట్ల విజయ్ కుమార్, శేషం శేషాచార్యులు, పలు మండలాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## రాష్ట్ర కమిటీ మెంబర్ కు సన్మానం

*కోల్ బెల్ట్, మార్చి 29, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ మెంబర్ భాషని చంద్రప్రకాష్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి మధుకర్ రెడ్డి, కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు బ్రాంచ్ నాయకులు మండల శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్, కృష్ణ, గట్టు రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో హారిజెంటల్ బార్ ప్రారంభం

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి29,ప్రభాతవార్త:



యువత సన్మార్గంలో నడువాలని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ హైస్కూల్లో వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో హారిజెంటల్ బార్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువత అనేక రకాలుగా పక్కదారులు పడుతున్నారని, వారిని సన్మార్గంలో నడిపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్తుమందులు, గంజాయి, తాగుడులాంటి వ్యసనాలకు గురికాకుండా యువత సన్మార్గంలో నడువడానికి క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. యువతను క్రీడల వైపు, సామాజిక అవగాహన కార్యక్రమాల వైపు మళ్లించడం కోసం స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్ కృషిచేయాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ రవీంద్రగుప్తా, హైస్కూల్ ఇంచార్జ్ వాసుదేవ్, మున్సిపల్ అధికారి సత్యనారాయణ, కాఫీక్లబ్ నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, రామన్న, సుధాకర్, వీరన్న, నాగేశ్వర్‌రావు, గంగాధర్, దేవేందర్, ఆకుల రాజు, శ్రీకాంత్, మోహన్‌రెడ్డి, కాశీనాథ్, హేమచందర్, శరత్‌కుమార్, రవి, రమేష్, అన్వేష్‌రెడ్డి, రమేష్, రాములు, అశోక్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,మార్చి29,ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం బయ్యారంలోని కట్టుగూడెం, బయ్యారంలో గాంధీసెంటర్, జగ్గుతండా పరిసర ప్రాంతాల్లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు, గృహ వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ అసౌకర్యం కలుగకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మండలంలో వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలో మునుపెన్నడూ లేనివిధంగా అన్ని కాలనీలకు త్రీఫేస్ కరెంట్ అందుబాటులో ఉండేవిధంగా విద్యుత్ సిబ్బంది మరామత్తులు చేయడంపై ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖ



ఎస్.సి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఈ విజయ్‌కుమార్, ఏడిఈ రమేష్, ఏఈ సుమన్, విద్యుత్ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణ ఆహ్వాన కరపత్రికల ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్,మార్చి29,ప్రభాతవార్త:



67వ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రి మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆవిష్కరించారు. ఈ నెల 30 నుండి ఏప్రిల్ 6వరకు జరిగే సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు తమతమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి సీతారాముల కళ్యాణాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం

గార్ల, మార్చి29 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు యలమరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణం సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆయన పార్టీనాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ అతితక్కువ సమయంలోనే బలోపేతం చేసి అధికారం చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయుటకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పిడమర్తి రమేష్, జిల్లా రైతుసంఘం నాయకులు కత్తిసత్యం, మాజీ మండల కన్వీనర్ మృదులాకర్ శివాజీ, రామ్‌జీ, మండల నాయకులు రాజీదశరథ్, ఖాసింబీ, సంపసాల మాధవి, సుజ్ఞాన ప్రసాద్, యాకూబ్, వెంకన్న, కృష్ణ, కత్తి యాదగిరి, తదితరులున్నారు.

## రామచంద్రునాయక్‌కు మంత్రిపదవి ఇవ్వాలి

మరిపెడ, మార్చి29,ప్రభాతవార్త:



రాష్ట్ర మంత్రివర్గవిస్తరణలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌కు మంత్రిపదవి ఇవ్వాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎస్.కె తాజుద్దీన్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడిచినా నేటి వరకు మంత్రివర్గ విస్తరణలో గిరిజనుల్లో ఒక్కరికి కూడా మంత్రిపదవి ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి విద్యావంతుడు, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా 53వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన నాయకుడని కీర్తించారు.

### మృతుడు గుమ్మడిమహేష్ కుటుంబానికి అట్రాసిటి పరిహారం

గార్ల, మార్చి29 ప్రభాతవార్త:



మండల పరిధి సీతంపేట గ్రామంలో హత్య చేయబడిన ఆదివాసి యువకుడు గుమ్మడి మహేష్ కుటుంబానికి ఎస్సి, ఎస్టి అట్రాసిటి పరిహారం కింద 4,12,500 రూపాయలు మంజూరైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత 6నెలల క్రితం మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు గుమ్మడి మహేష్ రాత్రిసమయంలో ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో ఇంటి ప్రక్కన నివాసం ఉంటున్న గందసిరి మంజుల, భర్త గందసిరి కృష్ణ,లు మరికొందరితో కలిసి హత్యచేసిన సంగతి విదితమే. ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు ద్వారా బాధితులకు రావాల్సిన 8,25లక్షల పరిహారంలో మొదటి దఫాగా 50శాతంగా 4,12,500 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగివందని పేర్కొన్నారు. అట్రాసిటి పరిహారం మంజూరు కావడానికి అందుకు సహకరించిన జాతీయ ఎస్టి కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ఎస్టి కమీషన్ డైరక్టర్ కళ్యాణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లామహిళా మోర్చా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి, గోదాల అభిలాష్‌రెడ్డి, లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అండగా నిలుస్తు సహయ సహకారాలు అందిస్తున్న గ్రామపెద్దలు గోదాల మోహన్‌రెడ్డి, కొనకంచి రామకృష్ణారావు, గుగులోత్ వీర్యానాయక్, కులపెద్దలు కబ్బాకుల ఎల్లయ్య, మోకాళ్ళ భద్రయ్య, ఈసం వెంకన్న, పెద్దలకు మహేష్ కుటుంబ సభ్యులు గుమ్మడి వీరకుమారి, పాపయ్య, రాజు, మాధవి,లు కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## నేడే ఉగాది పర్వదినం

**-తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకునే పండుగ**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి29,ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడమ ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటారు. నేటి నుండి తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ రోజు పండితులు ద్వారా ప్రజలు తమతమ రాశిఫలాలు ఏ విధంగా ఉన్నాయో, వాటికి ఏ గ్రహశాంతులు చేయాలో నూతన పంచాగ శ్రవణం చెప్పించుకోవడం జరుగుతుంది. షడ్రుచులతో ఉగాది పచ్చడి చేసుకుంటారు. అన్నిభావనలను చెప్పే బావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడిలో కలిపే ఒక్కొక్క పదార్థానికి ఒక్కొ భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి, ఆనందానికి, ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం, వేప పువ్వు చేదు, బాధ కలిగించే అనుభవాలు, చింతపండు పులుపు, నేర్పును అందిస్తుంది. మామిడి ముక్కలు వగరు, కొత్త సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితుల నుండి ధైర్యంగా ఎదుర్కొనే స్థాయికి మార్చుతుంది. ఈ రోజు ఏ పనిచేసినా సంవత్సరం పొడవునా మంచి శుభం జరుగాలని మంచి పనులను ప్రారంభిస్తారు.

## బైక్ ప్రమాదంలో వ్యక్తిపై కేసు నమోదు

మహబూబాబాద్ బ్యూరో,మార్చి29,ప్రభాతవార్త:

బైక్ ప్రమాదంలో వ్యక్తిపై కేసు నమోదైనట్లు మహబూబాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే బాధితుని భార్య పార్వతి చేసిన పిర్యాదు ప్రకారం మహబూబాబాద్ మండలంలోని జర్పుల తండాకు చెందిన నా భర్త జర్పుల నర్సింహా రోజువారిగా శనివారం కూలిపని నిమిత్తం తన మోటారు సైకిల్‌పై మహబూబాబాద్‌కు వెళ్తుండగా మహబూబాబాద్ నుండి వస్తున్న కారు అజాగ్రత్తగా నడుపుతూ అతివేగంగా వచ్చి నా భర్త మోటారు సైకిల్‌ను ఢీకొట్టడంతో కిందపడి గాయాలపాలైయ్యాడు. కుడికాలు మూడుచోట్ల విరిగిందని తెలిపారు. వెంటనే జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించడం జరిగిందన్నారు. టిఎస్-29-5142 నెంబరు గల కారును అజాగ్రత్తగా నడుపుతున్న డ్రైవర్ నవీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, మార్చి29,ప్రభాతవార్త:



నిరుద్యోగులైన యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 6వేల కోట్ల నిధులతో ఈ పథకానికి శ్రీకారం చుట్టిందని, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు చెందిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఏప్రిల్ 5న ధరఖాస్తుకు చివరి తేదీ అని అర్హులందరు ధరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## మృతిచెందిన జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికచేయూత

గార్ల, మార్చి29 ప్రభాతవార్త:



అనారోగ్యంతో అకాలమరణం పొందిన సీనియర్ మాజీ జర్నలిస్టు షేక్ యాకూబ్ మియా కుటుంబానికి ఎస్సై షేక్ రియాజ్‌పాష ఆర్థిక చేయూత నందించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి అధైర్యపడొద్దని, ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని అందించి, భరోసా కల్పిస్తు 2500 రూపాయల నగదు, 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈకార్యక్రమంలో పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ తిరుమలరావు, రైటర్ శ్రీను, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# తొర్రూరు వార్త

# ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొర్రూరు, మార్చి 29, ప్రభాతవార్త**



ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో రూ.12 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయిందని విమర్శించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూరు పట్ణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ అచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జి చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మడిపల్లి గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, నాయకులు చాపల బాపురెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, బిక్షం గౌడ్, గజానంద్, నలుగురి రామ లింగం, వెంకటేశ్వర్లు, వేల్పుల వెంకన్న, వేల్పుల ఐలయ్య, సాయిమల్లు జక్క రాంరెడ్డి, పాపిరెడ్డి, నల్ల మాస సంపత్, జగన్ యాదవ్, మీనారెడ్డి, వెంకటస్వామి, పుల్లయ్య, అశోక్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**నర్సింహులపేట, మార్చి 29, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం గోర్‌గోలి బాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యుల్‌లో చేర్పించనందుకు మండల కేంద్రంలో శనివారం ఎస్టిసెల్ మండల అధ్యక్షులు దసురు నాయక్ అధ్యక్షతన గిరిజనులు అంబేడ్కర్ సెంటర్లో సిఎం రేవంత్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు జినుకల రమేష్, మరిపెడ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎరనాగి రమేష్, తోట సురేష్, కాంగ్రేస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, నాయకులు మోతిలాల్, చిర్ర సతీష్, నారేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేళ నవ సంకల్పానికి నాంది పలకాలి

**తొర్రూరు, మార్చి 29, ప్రభాతవార్త**



ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుదాకర్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ ఆఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాదిలో ముఖ్యమైనది ప్రదుమల సమ్మేళనం అని. జీవితంలో ఉదురయ్యే సుఖదుఃఖాలను ఒకే విధంగా స్వీకరించాలని ఇషయాన్ని ఈ సందుగ తెలియజేస్తుందన్నారు. ఆగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశుభాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వృక్షుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్ల రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు లక్ష్మిణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప్ప మోహన్ శర్మ, వివి శర్మ, అద్దూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేషు, అన్నా వఝల రాంబాబులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియమకానికి ఆహ్వానం

**తొర్రూరు, మార్చి 29, ప్రభాతవార్త**

తొర్రూరు మండలంలో నాంచారిమదూరు పాత నవోదయ స్కూల్లో నిర్వహించబడుతున్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.హరిప్రసాద్ తెలిపారు. శనివారం బీసి గురుకుల సెక్రటరి ఆదేశాల మేరకు 2024,2025 విద్యా సంవత్సరంలో రెండు నెలలకుగాను (ఏప్రిల్, మే) బోటని (1), ఎకనామిక్స్ (1) ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో పిహెచ్.డి, నెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. బోధనానుభవం ఉన్న అభ్యర్థులకు వెయిటేజీ ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులను డెమో, మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని తెలియజేసారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 4:30 గంటలలోపు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇట్టి పోస్టుల సెలక్షన్ కొరకు డెమో, మౌఖిక పరీక్ష జరుగు తేదీని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తదుపరి తెలియజేయడం జరుగుతుంది.

## కూల్ డ్రింక్స్ కంటే సహజ పానియాలు మేలు

**నెల్లికుదురు, మార్చి 29, ప్రభాతవార్త**



రసాయనలతో కూడిన కూల్‌డ్రింక్స్ కంటే ఎటువంటి రసాయనాలు లేని, మన తయారుచేసుకునే ఉగాది పచ్చడిలాంటి సహజ పానియాలు ఆరోగ్యరీత్య ఎంతో మేలు చేస్తాయని మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఎంపియుపిఎస్ ఎచ్ఎం వెంకటేష్ విద్యార్థులు, తల్లితండ్రులకు సూచించారు. శనివారం పాఠశాలలో ఎచ్ఎం ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లితండ్రులు, గ్రామప్రజలతో కలిసి ఉగాది పచ్చడి పంపిణీ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, ఉగాది పచ్చడిలో గల షడ్రుచులు ఒక్కొ రుచి ప్రత్యేక దానికి వలన శరీరానికి కావాల్సిన పోషకాలు ఏలా లబిస్తాయని, తీపి, చేదుల కష్టాలు, బాదల కలియికను జీవితంలో అన్వయించుకుని జీవితాన్ని ముందుకు తీసుకెళ్ళడంలో గల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిప్రసాద్, అశోక్, యాకుబ్‌రెడ్డి, అనీల్, సంపత్, ఏపిపిసి కమిటీ, తల్లితండ్రులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50 వేల జరిమానా

**తొర్రూరు, మార్చి 29, ప్రభాతవార్త**

గుడుంబా దాదులలో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50 వేలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఇన్సార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన పేరుమాండ్ల సుజాత భర్త వీరస్వామి గతంలో గుడుంబా దాదులో పట్టుబడగా వారిని ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి అదే తరహాలో గుడుంబా తయారీ జరుగుతుండడంతో ఎక్సైజ్ అధికారులు బ్రీఫ్ కేసులు నమోదు చేసి నర్సంపేట్ జిల్లా జైలు కు రిమాండ్ చేయగా రూ.50 వేల జరిమానా కట్టించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ నాటు సారాయి తయారీ రవాణా చేసిన నేరమని, నల్ల బెల్లం రవాణా చేసిన అమ్మడం కొనడం జరిగిన చట్ట విరుద్ధమని అన్నారు. గ్రామాలలో గుడుంబా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్.శంకర్, ఎక్సైస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**నెల్లికుదురు, మార్చి 29, ప్రభాతవార్త:**



అన్ని ధానాలోకెల్లా అన్నదానం మిన్న, ఆహారం లేకపోతే జీవితమే లేదని అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని పర్వన్‌లాల్ జాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన రాందేవ్ జువెల్లరీ దుఖానం నిర్వహాలకు ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు, అనంతరం వారి దుఖానం ముందు ప్రజలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్‌పి కేవుల్‌సింగ్, రాజారాం జాజ్, చౌదరాం జాజ్‌లో కలిసి మాట్లాడుతూ.... ఆకలితో ఉన్న వారికి ప్రతి సంవత్సరం తమవంతుగా అన్నదానం చేయాలనే దృఢసంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఎంచుకుని చేపడుతున్నామన్నారు. దాదాపు పాఠశాల విద్యార్థులకు, ప్రజలకు కలిపి ఓ వెయ్యి మందికి ఒక్క పూటైనా ఆహారం అందించే అదృష్టం కల్గినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మగారాం చౌదరి, చేతరాం రాజ్‌ప్రీత్, గమరామ్ రాజ్‌ప్రీత్, కళ్యాణ్ సింగ్, ప్రకాష్ విష్ణుహేలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎగ్‌కార్ట్స్ అందచేత

**ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్‌ట్రస్టు**

**నెల్లికుదురు, మార్చి 29, ప్రభాతవార్త:**

నిరుపేదలకు అండగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్‌ట్రస్టు



ఆధ్వర్యంలో నిరుపేదలను ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా వారి సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలతో పాటుపడ్తుందని చారిటబుల్‌ట్రస్టు చైర్మెన్ ఎర్రబెల్లి వినిత్‌రావు అన్నారు. శనివారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్‌ట్రస్టుచే చిరువ్యాపారులకు రూ.50వేల విలువైన ఎగ్‌కార్ట్స్‌ను బండ్లను 5వందల మందికి అందస్తున్నామని, అందులో బాగంగానే మేచరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలు ముగ్గురికి అందచేశామని, స్వగ్రామం మేచరాజుపల్లి గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ట్రస్టు చైర్మెన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితీ మాజీ జిల్లా సభ్యులు ఎర్రబెల్లి నవీన్‌రావు, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, బిజేపి యువమోర్చా మండల అధ్యక్షులు బాదావత్ సురేష్, ట్రస్టు సభ్యులు దేగల కుమార్ లబ్ధిదారులు నందకిషోర్, ఆకుల నాగరాజు, కోటగిరి రమ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రామ జూనియర్స్‌కు శ్రీజన్‌రెడ్డి ఎంపిక

**ఇనుగుర్తి, మార్చి 29, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన బొబ్బిలి అనిల్‌రెడ్డి, మణి దంపతుల కుమారుడు శ్రీజన్‌రెడ్డి జీ తెలుగులో ప్రసారమయ్యే డ్రామ జూనియర్స్‌కు ఎంపికైనట్లు తల్లితండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ కుమారుడు శ్రీజన్‌రెడ్డి నటనలో, డాన్స్‌లో రానిస్తూ అనేక స్టేజీ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని, శ్రీజన్ ఇన్‌స్టాగ్రాం ఫేమ్ జూనియర్ గౌతమ్ ట్రెండింగ్‌లో గతంలో ఈటీవీలో ప్రసారమయ్యే డి షోలో పాల్గొనడం జరిగిందన్నారు. డ్రామ జూనియర్స్‌కు శ్రీజన్‌రెడ్డి ఎంపికావడం పట్ల తల్లితండ్రులతోపాటు గ్రామప్రజలు అభినందిస్తున్నారు.

# రైతుల ప్రయోజనమే లక్ష్యంగా పని చేస్తున్నాం

గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త

సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతుల ప్రయోజనమే లక్ష్యంగా పాలకవర్గం పని చేస్తున్నదని గూడూరు పిఎసిఎస్ చైర్మన్ వల్ల లింగారెడ్డి అన్నారు. స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంఘ సభ్యులుగా ఉన్న 294 మంది రైతులకు కొత్తగా పంట రుణాల కింద రూ. 2.08 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ రుణమాఫీ ద్వారా సంఘ పరిధిలోని రైతులకు రూ.4.83 కోట్లు దశల వారీగా మాఫీ జరిగిందన్నారు. సంఘంలోని 1467 మందికి దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు అందజేయడం ద్వారా రూ.9.95 కోట్ల పరపతి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రైతుల ప్రయోజనం దృష్ట్యా గడచిన యేడాది కాలంలో డిస్కౌంట్ ధరలపై రూ.2.28 కోట్ల విలువ గల 79057 ఎరువుల బస్తాలు విక్రయించడం జరిగిందని, అదే విధంగా వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన పది కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.18.58 కోట్ల విలువగల




2.04 లక్షల బస్తాల ధాన్యం ప్రభుత్వ మద్దతు ధరకు ఖరీదు చేయడం జరిగిందని, దీని ద్వారా 1605 మంది రైతులు లబ్ది పొందారని తెలిపారు. పిఎసిఎస్‌లో మొత్తం 8405 మంది రైతులు సభ్యులుగా ఉండగా వారి వాటాధనం రూ.1.84 కోట్లు ఉందని, సంఘ అభివృద్ధికి ప్రతి సభ్యుడు సహకరించాలని లింగారెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ మహాజనసభలో వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.




## అన్నపై దాడి చేసిన తమ్ముడి అరెస్టు

గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త

కుటుంబ కలహాల నేపథ్యంలో అన్నపై కత్తితో దాడి చేసి గాయపరచిన తమ్ముడిని శనివారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని జంగుతండాకు చెందిన మూడు బాలు తన అన్న మూడు లింగాపై ఈనెల 28న కత్తితో దాడి చేసి గాయపరచగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## మొదటి స్వాతంత్ర సమర యోధుడు రాంజీ గోండ్

కొత్తగూడెం మార్చి 29, ప్రభాతవార్త



ఎదురించి పోరాడిన గోండ్ వీరుడు రాంజీ గోండ్ ఆశయ సాధన కోసం పోరాడుదాం అని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ అన్నారు. మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ మండల కమిటీ సమావేశం శనివారం గ్రామ పంచాయతీ ఆవరణం లో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూఏప్రిల్ 09 న రాంజీ గోండ్ 165 వ వర్ధంతి నీ అన్ని ఆదివాసీ గూడలల్లో దొర పటేల్, గ్రామస్తులు, యువతీ యువకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.1857 భారత ప్రథమ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ ప్రాంతం కూడ భాగం అయ్యింది .బ్రిటిష్ నిజాం నిరంకుశ పాలనలో అందులో ముఖ్యంగ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ ప్రాంతంగా పోరాడిన గోండు వీరుడు రాంజీ గోండ్ అంతటి పోరాట వీరుడు గురించి చరిత్ర పుటల్లోకి ఎక్కక పోవడం నేటి సమాజానికి తెలియకపోవడం శోచనయం అన్నారు.మొదటి స్వాతంత్ర సమర యోధుడు గోండ్ పరిపాలనధ్యక్షుడు గొండ్వాన రాజు రాంజీ గోండ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసులు, గోండుల హక్కుల కోసం పోరాడిన వీరుడు. రాంజీ గోండ్ నీ ఎందుకు స్మరించు కోవాలి.. అనేది నేటి తరానికి తెలియాల్సి న అవసరం ఉంది 1857 తరువాత భారత దేశ స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో పోరాటాలు చేసి బ్రిటిష్ సైన్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ గొలుసు కట్టు చెరువు నీళ్ల తాగించి ముప్పు తిప్పలు పెట్టిన దిరుడు ఆయన స్వయం పాలనా కోసం ఆదివాసీలపైన బ్రిటీషర్ల అత్య చారాలకు వ్యతిరేకంగ ఉద్యమించిన నాయకుడు.రెండు సార్లు ఆ కాలం లోనే అత్యాధునిక ఆయుధాలు కలిగిన బ్రిటిష్ సైన్యాన్ని ఓడించారు. నిర్మల్ లో ఉన్న కొండలు, గుట్టలు, అడవులను ఆసరాగా చేసుకొని రాంజీ బ్రిటిష్ సైన్యాన్ని ఓడించలేగాడు అని అన్నారు.రాంజీ గోండ్ తో ముఖ ముఖిగ తలపడి ఓడించడం,అంతం చేయడం, సాధ్యం కాదని బ్రిటిష్ వారు భావించి అప్పటి నిర్మల్ కలెక్టర్ తో కలిసి కుట్ర పన్ని రాంజీ తన వెయ్యి మంది అనుచరులతో ప్రస్తుత సోన్ ప్రాంతంలో గోదావరి నది ప్రక్కన నిద్రిస్తున్న సమయంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం తో దొంగ చాటున పట్టు కున్నారు. ప్రస్తుత నిర్మల్ లోని ఎల్లపెల్లి, ఖురాన్ పేట్ మధ్యలో గల ప్రాంతంలో మర్రి చెట్టుకు రాంజీ గోండు తో సహా 1000 మందిని ఒక్కో ఊడకు ఒక్కొక్కరిని ఉరి తీశారు. నాటి నుండి ఆ చెట్టును వెయ్యి ఊడల మర్రి అని పిలిచేవారు. ఇంతటి చరిత్ర కలిగిన రాంజీ గోండ్ చరిత్రను చరిత్ర పుట్టలోకి ఎక్కకపోవడం నేటి తరానికి తెలియకపోవడం శోచనీయం అన్నారు. గోండ్ లు ఆదివాసులు కొన్ని వందల సంవత్సరాల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 1240 నుండి 175 లో పరిపాలన చేశారు.ఈరోజు ప్రస్తుత ప్రభుత్వాల ఆదివాసులు అడవులలో అక్రమంగా చొచ్చుకొని వచ్చారని చెబుతూ వారినీ వ్యవసాయ భూముల నుంచి,నివాస ప్రాంతం నుంచి తరిమేస్తున్నారు.వాస్తవంగా ఈరోజు అడవులు భూములు ఆదివాసులవే అని అన్నారు. వందల ఏళ్ళ కిందటే ఇక్కడి ఆదివాసీ బిడ్డలకు పోరాట పాఠాలు నేర్పిన వీరుడు రాంజీ గోండ్ 1857 లో ఉత్తర భారత దేశం లో ప్రారంభమైన ప్రథమ స్వాతంత్ర సంగ్రామాన్ని ఈ నెల మీద నడిపిన గోండ్ వీరుడు రాంజీ గోండ్ అన్నారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, ఏమకిడి సతీష్, ఎట్టి మధు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులు నేరుగా ఖరీదు చేయవద్దు

కేసముద్రం, మార్చి 29, ప్రభాతవార్త



మార్కెట్‌కు చెందిన వ్యాపారస్తులెవరు కూడా తమ వ్యాపార స్థలంలో నేరుగా వ్యవసాయ ఉత్పత్తులు ఖరీదు చేయవద్దని మహబూబా ాబా ద్‌రూరల్ సిఐ సర్వయ్య సూ చించారు. ఈమేరకు కేసవ ుద్రం వ్యవసాయ మార్కెట్ కా ర్యాల యం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఈ వివాదంపై పలు సూచనలు చేసారు. వ్యాపారులకు, వేబ్రిడ్జిల నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని కేసముద్రం ఎస్ఐని ఆదేశించారు. అనంతరం మార్కెట్ ప్రాంగణాన్ని సందర్శించిన సిఐ అక్కడి మిర్చి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, ఎస్ఐ మురళీధరంకార్మిక సంఘాల నాయకులు, వ్యాపారస్తులు, దడువాయి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## లాల్‌బహదూర్ స్కూల్‌లో పేరెంట్స్‌డే

కేసముద్రం, మార్చి 29, ప్రభాతవార్త




మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని లాల్‌బహదూర్ పాఠశాలలో పేరెంట్స్ డే, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న రిసోర్స్‌పర్సన్ జన్ను సుప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లేలా చూడాలని, మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని కోరారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించేలా చూడాలన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జోగు దాంగయ్య, ఉపాధ్యాయులు స్వాతి, సరిత, శాంత, స్పందన, కల్పన, సౌమ్య, శారద, భాస్కర్, జ్యోతి పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల శివారు కొమురంభీంనగర్ గ్రామానికి చెందిన నూనావత్ అంసి ఈనెల 28న ఇంటి నుండి కనిపించకుండా వెళ్లిపోయినట్లు ఆమె కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. భర్త పొట్టాతో గొడవ పడి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆమె ఇల్లు విడిచి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్ఐ తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుక

కేసముద్రం, మార్చి 29, ప్రభాతవార్త



కేసముద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విశ్వావసునామ ఉగాది వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తెలుగు అధ్యాపకుడు ప్రవీణ్ తెలుగు భాష గొప్పదనం, ఉగాది ప్రత్యేకతల గురించి విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం ఉగాది పర్వదినం, భారతీయ సంస్కృతి, తెలుగుభాష ఔన్నత్యం గురించి కవితలు, ప్రసంగాలు నిర్వహించారు. విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో లంకెల సంతోష్‌రెడ్డి, సిహెచ్ మైసయ్య, ఎండి ముస్ని, గడిచెల రాజు, ఉడుత రవి, అల్వాల్ యాదగిరి పాల్గొన్నారు.

## 5న గూడూరులో బామ్‌సెఫ్ క్యాడర్ క్యాంపు

గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త



గూడూరులో ఏప్రిల్ 5న బిఎఎంసిఇఎఫ్ (బామ్‌సెఫ్) క్యాడర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, న్యాయవాది భూక్య సురేష్‌నాయక్ తెలిపారు. పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో గల ప్రైవేటు కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ క్యాంపుకు ఎస్‌సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్బంగా క్యాడర్ క్యాంపు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి రహీంపాషాతో పాటు నూకల సురేందర్, బీరం వెంకట్‌రెడ్డి, ఎదునూరి వెంకన్న, జగదీశ్వర్, శ్రీనివాస్, సురేష్, కిషన్, రూప్‌లాల్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

కేసముద్రం, మార్చి 29, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చాగంటి కిషన్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులందరినీ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని, అమరుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రూ.10 లక్షల పరిహారం అందించాలని, గుర్తించిన ఉద్యమ కారులకు ప్రతి మండలంలో 250 చగ ఇంటి స్థలం కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి నెలకు రూ.25వేలు పెన్షన్‌గా ఇవ్వాలని, అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ధృవీకరణ పత్రాలు జారీ చేసి ఐడి కార్డులు ఇవ్వాలని, రాజీవ్ యువశక్తి పథకంలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు షేక్ ఖాదర్, దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, రవీందర్‌గౌడ్, రామ్మూర్తి, శ్రీధర్, రేవంత్, బాలుమోహన్, నరసింహారెడ్డి, పరమేశ్వర్, అశోక్, ఇమాం, వెంకట్‌ఖన్నా పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు..

## మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుంది..
## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.. మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగరం ఐటీడీఏ కార్యాలయ ఆవరణంలో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఐటిడిఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# కేయూ వార్షిక బడ్జెట్ రూ.428కోట్లు

## బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆచార్య సురేష్‌లాల్

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 29 ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయం 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.428.82 కోట్లతో అంచనా బడ్జెట్ ను ప్రతిపాదించింది.శనివారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరిగిన 40వ అకాడమిక్ సెనెట్ సమావేశం లో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, అకాడమిక్ సెనెట్ సభ్యుల సమక్షంలో విశ్వవిద్యాలయ అర్థ శాస్త్ర విభాగ ఆచార్యులు, దూర విద్యాకేంద్ర సంచాలకులు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. సంవత్సరం పాటు ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ లు, ఉద్యోగ విరమణ భత్యాలు, నిర్వహణ ఖర్చులు, పరిక్షలు, అబివృద్ధి కార్యక్రమాలకు, ఇతర ఖర్చులుకు రూ.369.21 కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వ నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపం లో రూపాయలు 195.62 కోట్లు కాగ ఇతర వనరులు నుంచి రూపాయలు 170.55 కోట్లు రాబడి వస్తుంది అని అంచనా వేసారు. వీటిలో యూ.జి.సి ఎరియర్స్ రూపం లో రూపాయలు 32.81 కోట్లు, అకాడమిక్ మరియు ట్యూషన్ ఫీజుల రూపంలో రూపాయలు 8కోట్లు, అంతర్గత వనురులు ద్వార రూ.41.80 కోట్లు, పరిక్షల విభాగం నుంచి 50.06కోట్లు ముఖ్యంగా ఉన్నాయి. ఖర్చులను, రాబడులను ఆచార్య సురేష్‌లాల్ 8అంశాల్లో చూపించారు. అదే సమయంలో రూ.2.45 కోట్లు లోటు ఉంటుంది అని వెల్లడించారు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్‌లకు రూపాయలు 211.41కోట్లు, నిర్వహణ కు కార్యక్రమాలకు 8.80 కోట్లు, పరిక్షలు కు 50.06 కోట్లు, అకాడమిక్ కార్యక్రమాలకు 8.36 కోట్లు, అబివృద్ధి కార్యక్రమాలకు 84.38 కోట్లు వెచ్చిస్తున్నట్టు తెలిపారు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తన రిపోర్ట్ లో విశ్వవిద్యాలయ అబివృద్ధిలో అందరి కృషి ఉందని అన్నారు. బాధ్యత తో విశ్వవిద్యాలయాని ముందుకు తీసుకోని వేల్లమ అని, 2026లో విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరంలోనికి అడిగిడుతుంది అని, నూతన కోర్స్‌లు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా తీసుకోని వస్తామని, బోర్డ్ అఫ్ స్టడీస్‌లను బలోపేతం చేస్తామని, సిలబస్ లలో మార్పులు, డిజిటలికరణ దీశగా అడుగులు ఉంటాయి అని, గత 10 సమవత్సరలల్లో 3000 రీసెర్చ్ పత్రాలు గొప్ప ఇండెక్స్ తో వచ్చాయి అన్నారు, గత 5సంవత్సరాలలో 65 ప్రాజెక్ట్ లు, 85 మంది విద్యార్థులు జాతీయ స్థాయి పరిక్షల అర్హత సదిన్చారని, రుసా నిధుల తో వ్యక్తిగత ప్రాజెక్ట్ లు, డిపార్టుమెంటు ప్రాజెక్ట్‌లు తీసుకోని వస్తునట్టు, 2025 సంవత్సరం లో కే హబ్ ను వాడుకలోనికి తీసుకోని వస్తునట్టు, 6 వ జేనేరెషన్, మెషిన్ లెర్నింగ్, మార్కెట్ ఓరియెంటెడ్ కోర్స్‌లు తీసుకోని వస్తామని, న్యాక్ ఎ ప్లస్, ఎన్.ఐ.ఆర్. ఎఫ్ ర్యాంక్, యు.ఐ గ్రీన్ మెట్రిక్ ర్యాంక్ లలో కలిగి ఉంది అని, పూర్వ విద్యార్థులు సహకారం తో కొత్తగూడెం లో అకాడమిక్ బ్లాక్ నిర్మాణం జరిగింది అని, కార్పొరేట్ సామజిక బాధ్యత లో బాగంగా జెన్కో 1.00 కోటి రూపాయలు అందించింది అని, ఇన్ఫోసిస్ సంస్థ నుంచి దశల వారిగా 300 కంప్యూటర్‌లు అందుకుంతం అని, హరితాహారం లో బాగంగా 11 వేల మొక్కలు కాంపస్ లో నాటినట్టు, ఎన్.ఎస్.ఎస్. ద్వార పెద్ద ఎత్తున రక్తదాన సేకరణ జరిగినిడ్ అని, ఇంజనీరింగ్ కాలేజీలలో 195 ప్రాంగణ నియామకాలు జరిగినట్టు, కామర్స్ విభాగం లో 90 జరిగినట్టు వెల్లడించారు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు, నైపుణ్య శిక్షణ చేపట్టనునట్టు, టీచింగ్ నియామకాలకు, విద్యార్థి టీచర్ నిష్పత్తి అమలకు క్రుశిచేస్తునట్టు, పూర్వ విద్యార్థులు నుంచి ఫండ్స్ కు కృషి చేస్తామని, పూర్వపు వైస్ ఛాన్సలర్‌ల సేవలు మరువలేనివి అన్నారు. అలుమ్ని ఫండ్, కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమర్పించటానికి 293.00 కోట్లతో ప్రతిపాదనలు సిద్దం చేసామని, బోధనా, పరిశోధన పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. బడ్జెట్ పై పాలక మండలి సభ్యులు పి సుధాకర్ బాలు చౌహాన్, అనితా రెడ్డి,డాక్టర్ చిర్రా రాజు మాట్లాడారు, పూర్వపు వైస్ ఛాన్సలర్ లు ఆచార్య విద్యావతి,ఆచార్య గోపాల్ రెడ్డి, ఆచార్య లింగమూర్తి మాట్లాడారు. అకాడమిక్ సెనెట్ సభ్యులు డాక్టర్ అంపశయ్య నవీన్,మాణిక్యం, డీన్ ఆచార్య హనుమంతు, ఆచార్య ఎన్.రామనాథకిషన్ మాట్లాడారు. అనంతరం సభ బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించింది, తదుపరి వైస్ ఛాన్సలర్ 2024-25 స్టాండింగ్ కమిటీ మినిట్స్, 2023-24 వార్షిక నివేదిక ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 40 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్తానంలో వివిధ హోదాలల్లో పని చేసి ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ గావిస్తున్న ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య ను శాలువా, జ్ఞాపిక . బోకే తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు వైస్ ఛాన్సలర్ లు, పాలకమండలి సభ్యులు, అకాడమిక్ సెనెట్ సభ్యులు, డీన్ లు, ప్రత్యేక అతిధులు పాల్గొనగా అకాడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ స్వాగతం పలుకగా, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య వందన సమర్పణ గావించారు, అకౌంట్స్ విభాగ సహాయ రిజిస్ట్రార్ కే. శ్రీలత, పర్యవేక్షకుడు ఎం. భాస్కర్, వి. హేమ రాణి తో పాటు అకౌంట్స్, అకాడమిక్, ఆడిట్ ఇతర విభాగ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

## ప్రాపర్టీ టాక్స్ వసూల్లు వేగవంతం కావాలి
## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించిన 25శాతం రాయితీని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పైన, ప్రాపర్టీటాక్స్ వసూలు పైన మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తుదారులు ఎల్‌ఆర్‌ఎస్ రుసుము కట్టారు, పన్నువసూళ్లు ఎంత మేరకు జరిగాయని మున్సిపల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎల్‌ఆర్‌ఎస్ రాయితీని వినియోగించు కునేలా దరఖాస్తు దారులకు ఫోన్‌చేసి మరోసారి అవగాహన కల్పించాలన్నారు.అలాగే పన్ను వసూల్లో పురోగతి ఉండాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, టిపిఓ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# వరికోత సమయంలో యంత్రాలు అందుబాటులో ఉండాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**మహబూబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి29,ప్రభాతవార్త:**
యాసంగిలో పంట సాగుచేసిన పొలాలు కోతకు వచ్చినందున రైతులకు వరికోత యంత్రాలు అందుబాటులో ఉంచాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల అన్నారు. శనివారం స్థానిక రైతువేధికలో వరికొత యంత్రాల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా రవాణా అధికారి జయపాల్‌రెడ్డితో కలసి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యంత్రాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వరికోత యంత్రాల పత్రాలు బండితో పాటే ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన ఆర్‌పిఎంతో హార్వెస్టర్ చేసి తాలురాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఏఈవోలు పూజిత, సాయిప్రకాష్, రంజిత్, ఏమో టెక్నికల్ మోహన్, వరికొత యంత్రాల యజమానులు పాల్గొన్నారు.

# సకల శుభాలకు ఆది.. ఉగాది

మొదటిపేజీ తరువాయి

ఉగాది అంటే పచ్చడ ప్రత్యేకం. ఆరు ఋతువులకు సంకేతంగా ఆరు రుచులతో ఉగాది పచ్చడ తయారవుతుంది. వేపపువ్వ, మామిడికాయ, చింతపండు, బెల్లం, కారం. ఉప్పు వేసి ఉగాది పచ్చడను తయారు చేస్తారు. ఉగాది పేరు చెప్పగానే ముందుగా గుర్తుకు వచ్చేది మన తెలుగు పండుగ అని ఉగాది నుండేతెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి తొలి పండుగ. ఈ రోజు కొత్త స సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతుల లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండటానికి పంచాగశ్రవణాన్ని చేస్తారు. ఉగాది ప్రాముఖ్యం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేడాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా ఉగాది ఆచర ణలోకి వచ్చెనని పురాణప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్రమాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింపచేసాడన్నదిపెద్దల భావన. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషేకుడైన దినం కారణంగా ఈ పండుగ ప్రాశస్తంలోకి వచ్చిందని మరోక గాథ. "ఉగాది" మరియు "యుగాది" అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. "ఉగ" అనగా నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి "ఆది" "ఉగాది" అంటే సృష్టి ఆరంభమైనదినమే "ఉగాది". "యుగము" అనగా ధ్వయము లేక జంట అని కూడా అర్థము. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయద్వయసంయుతం "యుగం" (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది (సంవత్సరాది) యుగాది అయింది. యుగాది శబ్దానికి ప్రతిరూపమైన ఉగాదిగా వ్యవహృతమైనది. ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పడ్వాగా నూ, తమిళులు పుత్తాండు అనే పేరుతో, మలయాళీలు విషు అనే పేర లతోను, సిక్కులు వైశాఖీ గానూ, బెంగాళీలు పొయ్లా బైశాఖ్ గానూ జరుపుకుంటారు. ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవములు కలిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లంతీపిఆనందానికి సంకేతం. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం. వేపపువ్వ చేదు బాధ కలిగించే అనుభవాలు. చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితుల. పచ్చిమామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులు. ఇలాంటివన్ని మానేసి వేపపూత, బెల్లం ముక్కలను ఉపయోగించడం కనిపిస్తుంది. పూర్వం లేత వేప చిగుళ్ళు ఇంగువ పొంగించి బెల్లం, సైంధవలవణం కలిపి కొద్దిగా నూరి చింతపండు, తాటి బెల్లం కాని పటిక బెల్లం కాని వాము, జీలకర్ర, మంచి పుసుపు కలిపి నూరే వారు. ఈ మిశ్రమాన్ని అరతులం వంతున ప్రతిరోజు ఖాళీ కడుపుతో ఉగాది నుడి తొమ్మిది రోజులు కానీ, పదిహేను రోజులు కానీ, వీలును బట్టి సేవించేవారు. ఈ పద్దతంతా చాలా మంది మరచిపోయారు. ఉగాది పచ్చడి తిన్న తర్వాత శాస్త్ర విధిగా ఉగాది పండుగను జరుపుకునేవారు. పూర్ణకుంభ లేక ధర్మకుంభ దానాన్ని చేస్తుంటారు. ఈ ధర్మకుంభ దానం వల్ల సంవత్సరమంతా కోరిన కోరికలు తీరుతాయన్నది నమ్మకం. నగరంలోని దేవాలయాలలో తెల్లవారు జామునుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు సాయంత్రం వేళలో పంచాంగ శ్రవణం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సాహితీ సంస్థలు కవిసమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఉగాది పండుగ శోభతో ఖమ్మంలో వసంతం విరభూస్తుంది. శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో అందరికి మంచి జరుగాలని ఆశిద్దాం..